Published from Kadapa
RNI.NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



లోపలి పేజీలో యోగాంధ్రతో విశాఖకు ఖ్యాతి


కడప KADAPA
సంపుటి:01 | సంచిక:198 | శుక్రవారం | జూన్ 20, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.01 | Issue No.198 | Friday | 20 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# పురపాలక కమిషనర్ కూడా కాసుల కోసం ..?





-సిటీ ప్లానర్ గారు ఈ చిత్రాల మాటేమిటో...
-మురళీ గౌడ్ ముడుపులే ముఖ్యమా...!
-నేతాజీ మాటలు చేతల్లో నీతి లేదంటరా..
-అంతా ప్లానింగ్ సెక్రటరీ సాయి మహిమలే చూడాల్సిందేనా ..?
-పెద్ది ప్రసాదం బాగా వంట బట్టినట్లేనా...
-మేయర్ సిఫార్సు ఉంటే ఎన్ని మేడ లైన కట్టచ్చా...
-నగర ప్రధమ పౌరురాలే పొరపాట్లు చేస్తున్నారా...
-కార్పోరేటర్ ల అవినీతి కి అడ్డే లేదా...
-బ్రోకర్ భార్గవే బిల్డింగ్ ప్లాన్ లిస్తాడా... ఇప్పిస్తాడా...
-పశ్చిమనియోజకవర్గములో ఇంత పద్ధతి లేని










పూర్తి వివరాలు వచ్చే సంచికలో

అధికారులున్నారా...
-వీరంతా కార్పొరేషన్ ను కాపడుతున్నారా...కాజేస్తున్నారా...
-కూటమి ప్రభుత్వం ఇలా అయితే కుదేలుకాక తప్పదుగా...
-ఎమ్మెల్యే సుజనాచౌదరి కూడా చూస్తూనే ఉంటారా...
-ఇన్ని అక్రమాలు చేస్తుంటే ఆశాఖ అధికారులు అమ్మామ్మా అంటున్నారా...
-ఈ అధికారుల కక్కుర్తి తో కార్పొరేషన్ కంపు కొట్టదా..
-పురపాలక లో ఇన్ని పొరపాట్లు ఉంటే పట్టించుకోరా...
-లంచాల కోసం ఇంత నీచానికి దిగజారి పోతారా...
-బెజవాడ కార్పొరేషన్ ను కాపాడేవారే లేరా...
-ఈ అవినీతి అధికారులకు అండగా ..దండుగా ఉన్నదెవరూ...ఉండేదేవరు..

## వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు పెడితే అదనపు ప్రోత్సాహకాలు

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన ప్రధాన అంశం కావాలి
అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు..అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వ లక్ష్యం
పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అభివృద్ధికి చోదకంగా మారాలి
రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2

7వ ఎస్ఐపీబీ సమావేశంలో 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో పెట్టాలని సూచన



## ఆక్రమణలే ఆధ్యాత్మికతకు అడ్డంకి

2

## చంద్రబాబుపై ప్రజల్లో తీవ్ర అసహనం



# బనకచర్లను అడ్డుకోండి

తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్
గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి
పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, అన్ని అనుమతులు మంజూరు చేయండి
మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించండి..
ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధం..
జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి
రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టీకరణ..



ఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్-1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి కి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ-1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాల ని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘి స్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందు కెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో

## ఇంగ్లీషు మాట్లాడే వాళ్లు త్వరలో సిగ్గుపడతారు:అమిత్ షా

న్యూఢిల్లీ: ఒక పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడిని కేంద్ర మంత్రి అమిత్ షా దేశీయ భాషలే భారతదేశ గుర్తింపునకు కేంద్ర బిందువులని,, విదేశీ భాషలకన్నా దేశీయ భాషలకే ప్రాముఖ్యం ఇవ్వాలని ఉద్ఘాటించారు. మనదేశంలో ఇంగ్లీషు మాట్లాడేవారు త్వరలోనే సిగ్గుపడతారు. సమాజంలో అలాంటి మార్పు ఎందో దూరంలో లేదు. మనదేశ భాషలు మన సంస్కృతి ప్రతిబింబించే రత్నాలు.మన భాష మాట్లాడనపుడు మనం నిజంగా భారతీయులం అనిపించుకోలేం అని అమిత్ షా అన్నారు. భారతీయ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించేందుకు దేశవ్యాప్తంగా కొత్త ప్రయత్నాలు జరగాలని అమిత్ షా పిలుపు నిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వలస బానిసత్వానికి ప్రతీకగా ఇంగ్లీషును మున్ముందు తిరస్కరిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. మనదేశం, మనసంస్కృతి, మన చరిత్ర, మనమతాన్ని అర్థం చేసుకోవడానికి ఏ విదేశీ భాషా సరిపోదని ఆయన అన్నారు. కొత్త విద్యావిధానం కింద త్రిభాషా సూత్రం అమలు ద్వారా కేంద్రప్రభుత్వం హిందీని బలవంతంగా రుద్దుతోందని కొన్ని దక్షిణాది రాష్ట్రాలు, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఆరోపిస్తున్న తరుణంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# సంపాదకీయం

## 'రప్పా రప్పా అంటే తప్పేందబ్బా?'... జగన్ ఏమి చెప్పాలనుకుంటున్నారు?



వైసీపీ అధినేత జగన్ బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజ కవర్గంలోని రెంటపాళ్లకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ఆ ఫ్లెక్సీల్లో రాసిన డైలాగులపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే.
ప్రజాస్వామ్యంలో ఇలాంటివాటికి చోటు లేదనే కామెంట్లు వినిపి స్తున్నాయి. ఈ సమయంలో జగన్ స్పందిం చారు. అవును...
"2029లో వైసీపీ అధికారంలోకి రాగానే గంగమ్మ జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడినీ..!" అంటూ బుధవారం జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ప్లెక్సీలు ఏర్పాటు చేసిన వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతోన్న వేళ.. వైఎస్ జగన్ స్పందించారు. ఇందు లో భాగంగా... ఆ తరహా తీరును వెనకేసుకు రావడం గమనార్హం.ఈ సందర్భంగా స్పందించిన జగన్... "గంగమ్మ తల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టు నరికేస్తా" అని పోస్టర్ పెట్టారు. అది 'పుష్ప' సినిమా డైలాగ్. అది పోస్టర్ లో పెట్టినా తప్పేనా..? మనం ప్రజాస్వామ్యం లోనే ఉన్నామా..? పుష్పలో ఫొటోలు పెట్టినా, (యాక్షన్ చేసి చూపిస్తూ!) గడ్డం చేతితో అటు రుద్దుకున్నా.. ఇటు రుద్దుకున్నా తప్పేనా?" అని కాస్త వ్యంగంగా స్పందించారు! ఇదే సమ యం లో... "ఆ పోస్టర్ పట్టుకున్న వ్యక్తికి తెలుగుదేశం పార్టీ సభ్య త్వం కూడా ఉందట.. అంటే.. టీడీపీ సానుభూతిపరుడు కూడా చంద్రబాబుపై కోపంతో మారాడని సంతోషం పడదాం.. తెలుగుదేశం పార్టీని రప్పా.. రప్పా.. కోసేస్తా అని అంటున్నాడని ఆనందప డదాం" అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు.ఇక్కడ గమనిం చాల్సిన విషయం ఏమిటంటే... అది సినిమాలో డైలాగ్ అన్న విషయం ఆ ఫ్లెక్సి పెట్టిన వ్యక్తితో పాటు, జగన్ తో పాటు అందరికీ తెలిసిన విషయమే. కాకపోతే.. రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో అలాంటి డైలాగులకు చోటు ఉందా అనేది ప్రశ్న! ఆ ఫోస్టర్ పెట్టిన యువకుడు ఏదో ఆవేశంగానో, అజ్ఞానంతోనో పెట్టాడనుకున్నా.. అతడి పని పోలీసులు చూసుకుంటారు.
అయితే... ఐదేళ్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్.. ఇలాంటి విషయాల్లో కార్యక ర్తలను మందలించాలి.. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్లకార్డులు ప్రదర్శించి నవారిపై చర్యలు తీసుకోవాలి.. అది లేదు సరికదా... అవి సినిమా డైలాగులని, అవి కూడా చెప్పుకున్నా తప్పేనా అని మాట్లాడటం ఏమాత్రం ఆహ్వానిం చదగ్గ పరిణామం కాదని అంటున్నారు పరిశీలకులు!సమా జంలో ఉద్రిక్తతలు రేపే ఇంకా చాలా డైలాగులు చాలా సినిమాల్లో ఉంటాయి.. వాటిలో కొన్ని బూతులు కూడా ఉంటాయి. వాటన్నింటిని కూడా పోస్టర్స్ లో పెట్టి ప్రదర్శించమని జగన్ చెబుతున్నారను కోవాలా.. లేక, తన కార్యకర్తలు ఫ్లెక్సీల్లో పెట్టిన ఆలోచనే తన మనసులో కూడా ఉందని, తనకు మరోసారి అధికారం ఇస్తే జరిగేది అదే అని చెప్పాలనుకున్నారా అని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్!: జగన్ పల్నాడు జిల్లా పర్యటనపై తాజాగా చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా.. ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు.. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు.. రాష్ట్రంలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా? చంపండంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు అని చెప్పిన చంద్రబాబు... సీరియస్ గా రియాక్ట్ అయ్యారు.ఇందులో భాగంగా... సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరమని.. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్ లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నా రని.. రాజకీయం చేస్తే వదిలిపెట్ట నని.. తాట తీస్తా అని చంద్రబాబు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయారని.. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే ఆ వ్యక్తి చనిపోయారని చెప్పిన చంద్రబాబు.. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శా? అని ప్రశ్నించారు.

# బనకచర్లను అడ్డుకోండి

మొదటిపేజీ తరువాయి
సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ-1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడు తోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విష యంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం-బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్న ిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు. * మేం 1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి. ...తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. * గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు

# వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు పెడితే అదనపు ప్రోత్సాహకాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టిన పరిశ్రమలు, ప్రాజెక్టులకు అదనపు ప్రోత్సాహకాలు ఇస్తా మని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే ఆయా ప్రాంతాలు కూడా అభివృద్ధి అవుతాయని.. స్థానికులకు ఉపాధి లభిస్తుందని తద్వారా అన్ని చోట్లకూ సంపద విస్తరిస్తుందని అన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన 7వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలియజేసింది.

ఈ పెట్టుబడుల ద్వారా 30,270 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నా యి. ఇప్పటి వరకూ జరిగిన 7 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.5,34,684 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 4.73,969 మందికి ఉద్యోగ అవకాశాలు రాను న్నాయి. అన్ని ప్రాంతాలు సమానాభివృద్ధిరాష్ట్రంలో ఏర్పాట య్యే పారిశ్రామిక ప్రాజెక్టులో స్థానికులకే ఎక్కువ ఉద్యోగాలు దక్కాలని, అందుకు యువతకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పన కూడా ప్రధాన అంశం కావాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల్లోనూ సమాన అభివృద్ధి జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా ఏర్పాటు అయ్యేలా ప్రణాళిక చేస్తున్నట్టు వెల్లడించారు. భూములు తీసుకున్న సంస్థలు నిర్దేశిత గడువులోగా యూనిట్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆయా సంస్థల ప్రతినిధు లతో చర్చించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని.. వీటిని వినియోగించుకుని ఒన్ ఫ్యామిలీ- ఒన్ ఎంటర్ ప్రెన్యూర్ కింద ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. మరోవైపు రాష్ట్రంలో ఏర్పాటు అయ్యే పరిశ్రమలు, ప్రాజెక్టులు, పెట్టుబడులు, కల్పించే ఉద్యోగాల కు సంబంధించిన వివరాలను ఆన్ లైన్ పోర్టల్ లో పొందుపర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే క్లస్టర్ల వారీగానూ ఈ పరిశ్రమల మ్యాపింగ్ జరగాలని సీఎం సూచించారు. ఇక నుంచి ప్రతి నెలలో రెండు ఎస్ఐపీబీ సమావేశాలుపర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అభివృద్ధికి చోదకంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని వీటిని వినియోగించుకుని ఔత్సాహికులు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించా లని ముఖ్యమంత్రి సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు పాపికొండలు వద్ద బోట్ టూరిజం లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని అన్నారు.

అలాగే విశాఖతో పాటు రాష్ట్రంలోని ఇతర తీరప్రాంతాల్లో లగ్జరీ బోట్, క్రూజ్ షిప్ లను ఆపరేట్ చేసేలా ఆయా సంస్థలతో చర్చించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో ఒప్పందం చేసుకున్న వివిధ సంస్థలు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలని సూచించారు. వివిధ పారిశ్రామిక ప్రాజెక్టుల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతి నెలలో రెండు ఎస్ఐపీబీ సమావేశాలు జరగాలని, ఏడాదికి కనీసం 25 సమావేశాలు జరిగేలా కార్యాచరణ ఉండాలని సీఎం సూచించారు.

## ఆక్రమణలే ఆధ్యాత్మికతకు అడ్డంకి

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి:
ఆధ్యాత్మిక కేంద్రమైన ఇంద్రకీలాద్రి ప్రాంతంలో ఆక్రమణలు ఆధ్యాత్మిక వాతావరణంను దెబ్బతీసి, ఆధ్యాత్మికతకు అడ్డంకి గా ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తొలగిస్తేనే మంచిదని దేవస్థానం ఈవో వి. కె. శీనానాయక్ అన్నారు.దుర్గాఘాట్ నుండి కేశ ఖండన శాల వైపు రావడానికి జాతీయ రహదారి దాటకుండా నిర్మించిన అండర్ పాస్ దారిలో హాకర్లు ఆక్రమించుకుని భక్తులకు దారి లేకుండా చేసిన విషయం గమనించి, ఒక గంటలో పరిస్థితి మార్పు రావాలని శీనా నాయక్ సిబ్బందిని ఆదేశించారు. ఈవో ఆదే శాలు ప్రకారం దేవస్థానం సిబ్బంది ఆక్రమణలు తొలగించి, భక్తులు నడవటానికి మార్గం ఏర్పాటు చేశారు.వెంటనే రంగంలోకి దిగి భక్తులకు ఇబ్బంది లేకుండా చేసిన సిబ్బందిని ఈవో అభినందించారు

# చంద్రబాబుపై ప్రజల్లో తీవ్ర అసహనం

**-రాష్ట్రంలో దిగజారిన లాండ్ ఆర్డర్, పాలన వైఫల్యాలు, మోసాల మధ్య ఏడాది పాలన**
**-మనం ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా?**
**-మీడియా సమావేశంలో వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఫైర్**

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి:
చంద్రబాబు ఏడాది పాలనపై ప్రజల్లో తీవ్ర అసహ నం ఉందని, ఆయనపై విరక్తితో టీడీపీ శ్రేణులు తమ అసహ నాన్ని బహిరంగంగా ప్రదర్శిస్తున్నారని వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతూ వైయస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని మండిపడ్డారు. గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు రప్పారప్పా నరుకుంతాం.. అని పుష్ప సినిమా డైలాగులు, పుష్పా సీన్లు, తగ్గేదేలే పుష్పా అని మేనరిజరం ప్రదర్శించినా కేసులు పెడతారా చంద్రబాబు?.. మనం ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా? అని నిలదీశారు.

పల్నాడులో పుష్ప ప్లకార్డు పట్టుకున్న యువకుడు గతంలో టీడీపీ సభ్యత్వం తీసుకు న్నాడని, చంద్రబాబు పాలనపై విరక్తితో టీడీపీ శ్రేణులు.. ఇలా తమ అసహనాన్ని బహిరంగంగా ప్రదర్శిస్తున్నారేమోనని అని వైయస్ జగన్ అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై గురువారం తాడేపల్లిలోని వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాల యంలో వైయస్ జగన్ మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడారు. వైయస్ జగన్ ఏమన్నారంటే..ఇవాళ్టి ప్రెస్ మీట్.. రాష్ట్రంలో జరుగుతున్న ఈ మధ్య కాలంలో జరుగుతున్న కరెంట్ ఈవెంట్స్ అన్నింటి మీద నాణేనికి రెండో వైపు చూపించే ప్రయ త్నం. ఎందుకంటే మనకు ఒక ఈనాడుతో, ఆంధ్రజ్యోతితో, టీవీ5తో, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎల్లో మీడియా సామ్రాజ్యంతో కూడా యుద్ధం చేస్తున్నాం కాబట్టి మన వర్షన్ ప్రజల్లోకి సింక్ అయ్యే అవకాశాలు.. వాళ్లు చేస్తున్నంతగా మనది సింక్ కాదు కాబట్టి ప్రజలకు రెండో వైపున స్టోరీ తెలియాల్సి ఉంది కాబట్టి ఈ మధ్య కాలంలో జరుగుతున్న కరెంట్ ఈవెంట్స్ మీద ఈ ప్రెస్ మీట్. రాష్ట్రంలో ఈ రోజు దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులు, పాలనా వైఫ ల్యాలు, మోసాలు, అబద్ధాల మధ్య కొనసాగు తున్న చంద్రబాబుగారి పాలన. వీటన్నింటి నేపథ్యంలో మొన్న జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినం పేరిట ఒక పిలుపు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆ పిలుపు మేరకు ప్రజలు, వైయస్సార్ సీపీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలందరూ ప్రతి నియోజక వర్గంలో పాలు పంచు కుంటూ ఆ కార్యక్రమానికి హాజర య్యారు. ఆ కార్యక్రమం ఎంత బాగా జరిగింది? జనంలో ఏరకమైన స్పందన వచ్చిందన్నది మీకందరికీ తెలిసిందే. సంవత్సరం తిరిగే నాటికల్లా ఒక ప్రభుత్వం ఇంత తీవ్రమైన వ్యతిరేకత ప్రజల్లో చోటు చేసుకోవడం అన్నది బహుశా దేశ చరిత్రలోనే తక్కువ, అరుదైన పరిస్థితులేమో.

అంత తీవ్రమైన వ్యతిరేకత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం మీద కనిపించిన పరిస్థితులు. ఇలాంటి నేపథ్యంలో చంద్రబాబు నాయుడు గారు తాను చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్, చంద్రబాబు నాయుడు గారి ప్రతి మాటలోనూ అసహనం కనిపిస్తోంది. అందుకే నియంతగా తాను మారి, అణిచివేత అన్న పదానికి నిజంగా ఒక నిర్వచనంగా చంద్రబాబు నాయుడు తయారయ్యారు.

నిన్న నా ప్రోగ్రామ్ కూడా సత్తెనపల్లి పల్నాడు ఏరియాలో కూడా నిజంగా ఒక కర్ఫ్యూ పరిస్థితుల మధ్య జరిగింది. ఆశ్చర్యం కలిగించే విషయం. అసలు ప్రజలను, లేదా మా పార్టీ కార్యకర్తల్ని పరామర్శించడం అన్నది ఒక ప్రతిపక్ష నాయకుడు చేస్తే తప్పా అని అడుగుతున్నా? చంద్రబాబును సూటిగా ఈ ప్రశ్న అడుగుతున్నా. ఎందుకు ఇన్నిన్ని ఆంక్షలు పెట్టాలి? ఎందుకు పోలీసుల్ని ఎక్కడ పడితే అక్కడ పెట్టి ప్రోగ్రామ్ కు ఎవరూ రాకూడదు అని ఆదేశాలు జారీ చేసి, ఎందుకు వచ్చిన వాళ్లందరినీ ఎక్కడికక్కడ కట్టడి చేసే కార్యక్రమం ఎందుకు చేయాల్సి వచ్చింది? చంద్రబాబు నోట్లోంచి ఇటువంటి మాటలు వచ్చాయి కాబట్టే ఎన్ని అడ్డంకులు క్రియేట్ చేసినా ప్రజల్లోనూ, కార్యకర్తల్లోనూ ఒక విప్లవం వచ్చింది. నిన్న ప్రోగ్రామ్ ఎలా జరిగింది అన్నదానికి నేను చెప్పాల్సిన పని లేదు. బహుశా నాకన్నా మీ అందరికే ఎక్కువ అవగాహన ఉంటుంది. ప్రతిపక్ష నాయకుడు ప్రజల్ని కలవడానికి వెళ్లినప్పుడు గానీ, లేదా పార్టీ నాయకుల్ని పరామ ర్శించడానికి వెళ్లినప్పుడుగానీ ఎందుకు ఇటువంటి ఆంక్షలు విధించాలి అని అడుగుతున్నా. మొన్న పొగాకు రైతులకు సంబంధించి పొదిలి వెళ్తే అక్కడ కూడా నిజంగా ఆశ్చర్యం కలిగించే విషయం.. పొగాకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. అలాంటి నేపథ్యంలో ఇద్దరు ఆత్మహత్యలు జరిగాయి. పర్చూరు, కొండెపిలో.

ఇలాంటి పరిస్థితుల మధ్య అక్కడ జరుగుతున్న పరిస్థితుల మధ్య రైతులకు సంఘీభావంగా ప్రతిపక్ష నాయకుడు అక్కడికి వెళ్తే ఆ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటే.. దాదాపుగా 40 వేల పైచిలుకు ఆ కార్యక్రమంలో పాల్గొంటూ ఆ ప్రోగ్రామ్ జరుగుతున్న ప్పుడు... 40 మందే.. ఎంచినా కూడా అంతకన్నా ఎక్కువ మంది కూడా కనపడరు. 40 మందితో నువ్వు.. 40 వేల మందితో జరిగే ప్రోగ్రామ్ మీద రాళ్లు వేయాలని ప్రయత్నం చేస్తావు. ఆశ్చర్యం కలిగించే విషయం అది.

ఏం జరుగుతోంది? రైతుల సమస్యలు హైలెట్ కాకూడదా? రైతుల తరపున ఎవరూ మాట్లాడకూడదా? రైతులకు సంఘీభావంగా ఎవరూ వెళ్లకూడదా? రైతుల సమస్యలనేవి ఎవరూ పట్టించుకోకూడదా? 40 వేల మంది, ప్రజలు రైతులతో జరిగే కార్యక్రమాన్ని నువ్వు 40 మంది చేత నువ్వు డిస్టర్బ్ చేయాలని ప్రయత్నం చేస్తావ్. ఇంకా రైతులు, ప్రజలు సంయమనం పాటించారు కాబట్టే 40 వేల మంది 40 మంది మీద పడలేదు. ఒకవేళ పడి ఉంటే పరిస్థితులు ఏ మాదిరిగా ఉండేదో నేను చెప్పాల్సిన పని లేదు. ఎవరైనా ఊహించుకోగలరు. 40 మంది చేత గొడవ నువ్వు చేయిస్తావు. ఉల్టా రైతుల మీద నువ్వే కేసులు పెడతావు. నేను అడుగుతున్నా చంద్రబా బును. ఎందుకు ఇంత భయపడుతు న్నావు. ఎందుకింత అసహనం అని జగన్ అన్నారు.

# మన జీవిత పుస్తకంలోని ప్రతి పేజీలో యోగా ఉండాలి

**- ప్రతి ఒక్కరూ కామన్ యోగా ప్రోటోకాల్‌ను జీవితంలో భాగం చేసుకోవాలి**

**- విజయవంతంగా 30వ రోజు యోగాంధ్ర: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మన జీవిత పుస్తకంలోని ప్రతి పేజీలో యోగా ఉండాలని.. ప్రతి ఒక్కరూ కామన్ యోగా ప్రోటోకాల్ యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని వార్డు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రాకు తొలి అడుగు యోగాంధ్ర అని.. 30 రోజులుగా జిల్లాలో గ్రామగ్రామాన, పట్టణాల్లో యోగా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతన్నా యన్నారు. శరీరంలోని అన్ని వ్యవస్థలకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చే శక్తి యోగాసనాలకు ఉందని, ఒత్తిడిని మన జీవితంలోకి అడుగుపెట్టనివ్వకుండా యోగాసనాలు రక్షణ కవచాల్లాగా పనిచేస్తాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ప్రతిరోజూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఎన్‌సీసీ జిల్లా సమన్వయకర్త డా. కె.రమేష్, ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ పాల్గొన్నారు.

# వాసుపల్లి కార్యాలయంలో పూర్వ వైభవం

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన వార్డు అధ్యక్షులు సందడితో పూర్వవైభం తీసుకువచ్చారు. ఇదే మాదిరిగా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీని అధికారంలోకి తీసుకువస్తామని ముక్తకంఠంతో వారంతా వాసుపల్లికి కృతజ్ఞతలతో ముంచెత్తారు. 27 వార్డ్ సర్వేశ్వర రెడ్డి, 29 పీతల వాసు, 31 దొడ్డి బాపు ఆనంద్ 32 రాజా రెడ్డి, 34 తోట పద్మావతి, 36 మహమ్మద్ షకీల్, 37 ఆకుల యెషు37 వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 38 గురజారపు రవి, సౌత్ గ్రీవెన్స్ ప్రెసిడెంట్ మల్ల బుజ్జి భారీగా కార్యకర్తలతో హాజరై వాసుపల్లి కి జేజేలు పలికారు. ఆశీలమెట్ట కార్యాలయంలో వారంతా వాసుపల్లి గణేష్ కుమార్ ను ని కలిసి శాలువాలు గజమాలతో సత్కరించారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి జగన్ ప్రభుత్వంలో గుర్తింపు లభిస్తుందన్నారు. గతంలో మాదిరిగా అసభ్యకర వ్యాఖ్యలు చేసే నోటి దురుసు నాయకులను పార్టీ నుండి ఇప్పటికే వైదొలిగారన్నారు. జగన్ 2.0లో జరిగిన తప్పులను సరిదిద్దుకొని సరి కొత్తగా ప్రజల పక్షాన నిలబడుతూ వైయస్సార్సీపి అండగా నిలవడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త త్రికరణ శుద్ధితో పని చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఎండగట్టాలన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియపరుస్తూ ఎన్ని అక్రమ కైసులైన భరించి జగనన్న ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా, పేదలకు మళ్ళీ రామరాజ్యం అందించడానికి ఐక్యంగా కష్టపడాలని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు.

# విశాఖపట్నాన్ని చరిత్ర పుటల్లో నిలిపే విధంగా అందరూ కృషి చేయాలి - ఎంపీ భరత్





ప్రజాభూమి విశాఖ ప్రతినిధి

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరూ ముందుకు రావాలి – ఎంపీ భరత్.యోగాంధ్ర అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా గాజువాకలో గురువారం జరిగిన సమావేశంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. రానున్న 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, విశాఖపట్నాన్ని చరిత్ర పుటల్లో నిలిపే విధంగా అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.గాజువాకలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు యోగాంధ్ర సదస్సు ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన కోరారు.

యోగా దినోత్సవం నాడు విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలని, ఈ లక్ష్య సాధనకు స్థానిక ప్రజలు, సంస్థలు, విద్యార్థులు, యోగా ఔత్సాహికులు అందరూ కలిసి పనిచేయాలని శ్రీభరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, యోగా శిక్షకులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం విశాఖపట్నంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరూ ముందుకు రావాలని ఎంపీ శ్రీభరత్ మరోసారి పిలుపునిచ్చారు.

# యోగాంధ్రతో విశాఖకు ఖ్యాతి

## భీమిలి ఎమ్మెల్యే గంటా.. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



విశాఖపట్నం, జూన్ 19: విశాఖ పేరును విశ్వవ్యాప్తం చేసేలా శనివారం జరగనున్న యోగాంధ్రను విజయవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఎం.వి.పి. కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 2023 లో 1.53 లక్షల మందితో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం గిన్నీస్ రికార్డుల్లో నమోదైందని.. విశాఖలో జరుగుతున్న యోగాంధ్రలో 3.5 లక్షల మందికి తక్కువ కాకుండా పాల్గొనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచానికి భారతదేశం యోగాను బహుమతిగా ఇచ్చిందన్నారు. యోగాంధ్ర విజయవంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మొత్తం మంత్రివర్గం.. ఎమ్మెల్యేలు.. అధికారులు ఏర్పాట్లలో మమేకమవుతున్నారని చెప్పారు. 2 కోట్ల రిజిస్ట్రేషన్లు లక్ష్యం కాగా, 2.39 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో 1.35 లక్షల ప్రాంతాల్లో.. దేశంలో 7 లక్షల ప్రాంతాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున అనేక రికార్డులు నెలకొల్పబోతున్నామని తెలిపారు. భీమిలి నుంచి 800 బస్సులు కేటాయించామని.. 70 వేల మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. కూటమి నాయకులు ఎం.మల్లికార్జున్, కొమ్మాలపాటి శ్రీధర్, గంటా రవితేజ, పంచకర్ల సందీప్, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా విజేతల స్ఫూర్తి.. యోగాంధ్ర దీప్తి- ఘనంగా రాష్ట్రస్థాయి యోగా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం

**- 15 కేటగిరీల పోటీల్లోని 193 మంది విజేతలకు సత్కారం**

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- థీమాటిక్ ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు సాధించిన ఎన్టీఆర్ జిల్లాకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మంత్రి**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



భారతదేశానికి మాత్రమే సొంతమైన అద్భుతమైన, సాంస్కృతిక వారసత్వ సంపదను ప్రతిఒక్కరికీ చేరువచేసి ప్రజల జీవన విధానంలో యోగాను అంతర్భాగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు, ప్రోత్సహించేందుకు యోగాంధ్ర మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని, యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారి స్ఫూర్తి, యోగా విశిష్టతను మున్ముందుకు తీసుకెళ్లే దిక్సూచి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

బుధవారం నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ రాష్ట్రస్థాయి యోగా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి డాన్‌బాస్కో స్కూల్‌లో ఈ నెల 16, 17, 18వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 15 కేటగిరీల్లో 42 అంశాల్లో 526 మంది పాల్గొనగా 193 మంది విజేతలుగా నిలిచారు. ఆసనాల ప్రదర్శన, సూర్య నమస్కారాల ఛాలెంజ్, కళాత్మక యోగా, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, యోగా క్విజ్, యోగా ఎస్సే, యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ ఇలా వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో రాష్ట్రం నలుమూల నుంచి పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పర్యాటకం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.. ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా, చివరిగా రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నానని.. రాష్ట్రస్థాయి పోటీల్లో 38 మంది అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచే ఉన్నారని.. అత్యంత పారదర్శకంగా పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహిస్తూ ఎన్టీఆర్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలోని జిల్లా అధికార యంత్రాంగం థీమాటిక్ ఫ్లోటింగ్ యోగా ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వంగా ఉందని, ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

యోగాంధ్ర.. ఓ గొప్ప క్రతువు: మంత్రివర్యులు కందుల దుర్గేష్:

యోగాంధ్ర మాసోత్సవాలు ఓ గొప్ప క్రతువని.. ఒక్క రోజుకే పరిమితం చేయకుండా యోగా గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించి, అన్ని వర్గాల ప్రజల జీవితంలో భాగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మానసిక ప్రశాంతత ఉంటే చేసే పని ఏదైనా మంచి ఫలితాలు వస్తాయని.. నాలుగు లక్షల మందికిపైగా గ్రామస్థాయిలో పాల్గొనగా.. రాష్ట్రస్థాయి పోటీలకు 526 మంది అర్హత సాధించగా, 193 మంది విజేతలుగా నిలిచారన్నారు. ఈ నెల 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో గౌరవ ప్రధానితో కలిసి ఆసనాలు వేసే కార్యక్రమంలో విజేతలు పాల్గొంటారన్నారు. నేడు విజేతలుగా నిలిచిన వారు యోగాను మున్ముందుకు తీసుకెళ్లేందుకు టార్చ్ బేరర్స్ అని, ఇది ఆరంభం మాత్రమేనని పేర్కొన్నారు. .

ఇది ఈవెంట్ కాదు.. మూవ్‌మెంట్: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

యోగాంధ్ర అనేది ఒక ఈవెంట్ కాదని.. ఓ గొప్ప ఉద్యమం అని గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి స్ఫూర్తితో యోగా ప్రతిఒక్కరికీ చేరువవుతోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. విజేతలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములుకండి

**- జులై నుంచి ఆర్నెల్లపాటు విస్తృత జన జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తాం**

**- స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేసే అడుగుల్లో భాగంగా మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తోందని.. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ ఆకర్ష ఫౌండేషన్, హెల్త్ కేర్, నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా తోడైతే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే చిన్నారుల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నామని.. ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజలను కూడా చైతన్యవంతులను చేసేందుకు ఈగెల్ భాగస్వామ్యంతో ముందుకెళు తున్నామన్నారు. ప్రతి విద్యా సంస్థలోనూ ఈగెల్ క్లబ్స్‌తో పాటు క్యాంపస్ అంబాసిడర్లను నియమించడం జరుగుతోందన్నారు. జులై నుంచి ఆర్నెల్ల పాటు విస్తృతంగా ర్యాలీలు, వాకథాన్‌లు, సదస్సులు వంటి వాటిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) తరహాలో ప్రణాళిక రూపకల్పనకు స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలన్నారు. వినూత్న ప్రచార సామగ్రితో పాటు ప్రత్యేక డాక్యుమెంటరీని కూడా రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డా. శంకర్ (ఆకర్ష ఫౌండేషన్)తో పాటు హెల్త్ కేర్ ఎన్జీవో, నవజీవన్ బాల భవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విస్తృతంగా ప్రచారం చేద్దాం.... యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం....

**-సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ పిలుపు....**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




జిల్లాస్థాయి లో హిందూపురం పట్టణంలోని ఎంజీఎం మైదానంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేసి అందరం కలిసి విజయవంతం చేద్దామని పెనుకొండ సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ లు పిలుపునిచ్చారు. గురువారం ఎంజీఎం మైదానంలో జరిగే యోగా డే కార్యక్రమంపై సబ్ కలెక్టర్ అధికారులతో కలిసి మైదానాన్ని పరిశీలన చేసి, పలు సూచనలు చేశారు. అ దేవిధంగా ఏఏ ఏర్పాట్లు చేయాలి అన్న విషయాలపై వారికి సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, డి ఆర్ డి ఏ. పిడి నరసయ్య, డి.ఎస్.పి మహేష్, జిల్లా ఉప విద్యాశాఖ అధికారిణితో ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ లు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. శనివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఎంజీఎం మైదానంలో జిల్లాస్థాయి యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల అధికారులకు ఇచ్చిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అదే విధంగా విద్యాశాఖ అధికారులు వారి ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు నిర్వహించుకుని ఉన్నత పాఠశాల విద్యార్థులను యోగా కోసం తీసుకురావాలన్నారు. ఆయా సచివాలయ పరిధిలో ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్న వారిని సకాలంలో హాజరయ్యే విధంగా సచివాలయ ఉద్యోగులు చొరవ చూపాలన్నారు. మెప్మా అధికారులు యోగా కోసం రిజిస్టర్ చేయించిన మహిళలు అందరూ యోగాలో పాల్గొనే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వచ్చే వారందరికీ తగిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అందరం కలిసి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవిధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులకు ఏర్పాట్లకు సంబంధించి దిశా, నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, జిల్లా ఉప వైద్యాధికారిణి మంజుల, మండల పరిషత్ అధికారిని సరస్వతి, తహసిల్దార్ వెంకటేష్, పట్టణ సిఐలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు.. అంబేద్కర్ రాజ్యాంగమే ముద్దు..!

**- అప్రజాస్వామికంగా ఏతప్పు చేయని చెవిరెడ్డిని అరెస్టు చేశారు**

**- చెవిరెడ్డిని మానసికంగా దెబ్బతీయడానికి ప్రభుత్వం కుట్రలు**

**- చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద నిరసన వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు**

**- నిరసనలో పాల్గొన్న చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ**

ప్రజా భూమి,చంద్రగిరి:





ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని.. అంభేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని చంద్రగిరిలో వైఎస్ఆర్‌సీపీ నేతలు కార్యకర్తలు రోడ్డెక్కారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్టును వ్యతిరేఖిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చెవిరెడ్డిని వెంటనే విడుదల చేయాలి.. చెవిరెడ్డిపై కూటమి ప్రభుత్వం కుట్రలు.. సిగ్గో..సిగ్గు.. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్థిల్లాలి.. జైజగన్.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం అప్రజాస్వామికంగా చెవిరెడ్డిని అరెస్టు చేయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. చెవిరెడ్డిని మానసికంగా దెబ్బతీయడానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని, ఆయన ఈ కేసులకు భయపడే వ్యక్తి కాదన్న విషయం పోలీసులు, ప్రభుత్వ పెద్దలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జైలుకు వెళు తున్నామని తెలిసినా చెవిరెడ్డి సిట్ అధికారులపై మీడియా ముందు ఆరోపణలు చేయడంతో ఆయన కుమారునిపై కేసు పెట్టి నోరుమూయించే ప్రయత్నం చేశారన్నారు. అయినా సరే సిట్ అధికారులు చేసిన తప్పులను బయటపెట్టిన చెవిరెడ్డి చివర వరకు పోరాటం సాగించారన్నారు. చివరకు విమానాశ్రయంలో అరెస్టు చేసి విజయవాడకు తీసుకువెళ్లి జైలుకు తరలిస్తున్నా సరే చెవిరెడ్డి సిట్ అధికారుల అరాచకాలు, అక్రమాలను మీడియా ముందు పెట్టారన్నారు. చెవిరెడ్డిని ఎవ్వరు ఏమీ చేయలేరని, ఆయన జైలు నుంచి వచ్చేంత వరకు ఆ కుటుంబానికి తాము అండగా నిలబడతామన్నారు. చంద్రగిరిలో చెవిరెడ్డి కుటుంబం వుంటే పట్టు కోల్పోతామన్న భయంతోనే వారిని అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంకు వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏం తప్పు చేశాం.. ప్రజలకు మంచి చేయడమా..?‘మేం ఏం తప్పు చేశాం.. ప్రజలకు మంచి చేయడమా...? ఎందుకు మమ్మల్ని టార్గెట్ చేశారు.. ఇంత అధర్మంగా పరిపాలన చేస్తారనుకోలేదు.. ధర్మం తప్పి చంద్రబాబు పాలన చేస్తున్నారు. అధికారంలోకి రాగానే మమ్మల్ని టార్గెట్ చేశారు.. ఒక ఆడబిడ్డ రోడ్డుపైకి వచ్చి మీడియా ముందు మాట్లాడుతోందంటే ఆ కుటుంబం ఎంతలా బాధింపబడిందో అర్థం చేసుకోవాలి. ప్రజలకు మంచి చేయడం తప్ప తప్పులు చేయడం మాకు తెలియదు. అయినా సరే అరెస్టు చేశారు. మేము అధికారంలో వున్నపుడు ఈ చంద్రగిరి నియోజకవర్గంలో ఒక్కరిని కూడా అరెస్టు చేసి జైలుకు పంపలేదు.. అయినా సరే వేధిస్తున్నారు.. భరిస్తాం.. ఎవ్వరు ఏం చేశారు అన్నది ప్రజలు గుర్తిస్తారు.’ అంటూ చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ వెల్లడించారు. చంద్రగిరి క్లాక్‌టవర్ వద్ద నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ఆమె ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం చచ్చిపోయిందని కొంత సమయం మౌనం పాటించారు. అనంతరం నిరసనలో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## సీఎంసహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన బడేటి ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక సంజీవని లాంటిదని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. ఈ నిధి ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ఏలూరు నియోజక వర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోంది. అనారోగ్య సమస్యలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతులు అందజేసిన పౌరులకు, అత్యల్ప సమయంలో సహాయం అందించేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయం. ఈ క్రమంలో గురువారం జరిగిన కార్యక్రమంలో, 25 మంది లబ్దిదారులకు రూ.16,01,255 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బడేటి చంటి అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు భరోసా కల్పించారు. మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ, "పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇప్పటివరకు ఏలూరు నియోజకవర్గంలో రూ.2 కోట్లు 22 లక్షల 81వేలు 390 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశాం. ఈ సహాయ నిధి అత్యవసర సందర్భాల్లో ఎంతో ఉపయోగకరంగా మారింది. భవిష్యత్తులో మరింత మంది అవసరార్థులకు సహాయం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తాం" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మరడాని రంగారావు, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జీలుగుమిల్లి మండలం కమిటీ ఇన్చార్జిగా రావూరి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



తెలుగుదేశం పార్టీ జీలుగుమిల్లి మండల ఇన్చార్జిగా, పరిశీలకులుగా జంగారెడ్డిగూడెం మాజీ మండల అధ్యక్షులు రావూరి కృష్ణను నియమించారు. ఈ రోజు జీలుగుమిల్లి లో మండలపార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి నివాసం వద్ద కు మన జీలుగుమిల్లి పరిశీలకులుగా నియమితులైన జంగారెడ్డి గూడెం మాజీ టౌన్ ప్రెసిడెంట్ రావూరి కృష్ణ రావటం జరిగింది. ఈ సందర్భంగా రావూరి కృష్ణ కి సన్మానం చెయ్యటం జరిగింది. మండలం లో తొందరలోనే నూతన కమిటీ లు వెయ్యటం జరుగుతుంది అని రావూరి కృష్ణ చెప్పటం జరిగింది.

## ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవం పై అవగాహన ర్యాలీ




ప్రజాభూమి, వి.ఆర్.పురం.

రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవం సందర్భంగా గురువారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనీల్ కుమార్ మాట్లాడుతూ రక్త కనులు తగ్గటం (రక్త హీనత) కళ్ళు పసుపు రంగులోకి మారటం, తీవ్ర మైన ఒళు నొప్పులు, కిల్లనొప్పులు, అలసట రావటం, పెరుగుదల సమస్య, పరీక్ష నిర్ధారణ కొరకు మీ గ్రామము నందు లేదా మీ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నందు ఒక చుక్క రక్తం ఇవ్వట ద్వారా వెంటనే వ్యాధి నిర్ధారణ తెలుస్తుందనీ అన్నారు. గిరిజన ప్రాంతం లో ఉన్నటువంటి 0 నుండి 40 సంవత్సరం వయసులో వున్నా గిరిజన ప్రజలందరూ సికెల్ సెల్ ఎనిమియా పరీక్ష చేయించు కోవాలనీ, 2047 నాటికీ సికెల్ సెల్ ఎనిమియా వ్యాధి నిర్మూలన మిషన్ చేయాలనీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయుర్వేదం డాక్టర్ స్వర్ణ లత, పి హెచ్ ఎన్ భద్రకాళి, ఏ ఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెట్స్ ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం అర్హులైన అందరికీ వర్తింప చేయాలి

ప్రజా భూమి, కామవరపుకోట



తల్లికి వందనం అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపచేయాలని జడ్పిటిసి కడిమి రమేష్ అన్నారు. కామవరపుకోట మండల పరిషత్ సమావేశ మందిరం నందు మేడవరపు వెంకట సత్య ఛాయా విజయలక్ష్మి అధ్యక్షురాలు, మండల ప్రజా పరిషత్ కామవరపుకోట వారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశము నిర్వహించడమైనది. పలు అంశాల పైన చర్చించారు. విద్యుత్తు, వ్యవసాయం, ఇతర అంశాల పైన ఎంపీటీసీల తమ సమస్యలను వివరించారు. సమావేశమునకు కడిమి రమేష్ జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కామవరపుకోట, కనికెళ్ళ రత్నకుమారి, మొదటి ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి గిరిజా నాగ సరస్వతి , రెండవ ఉపాధ్యక్షులు, యం.పి.టి.సి సభ్యులు, సర్పంచ్లు, యం.సరళ కుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కామవరపుకోట, జి. ఎలీషా, తహసీల్దార్, కామవరపుకోట మరియు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి ,డెంటల్ వైద్య శిబిరాలు ఏర్పాటు

### వందలాది మంది ప్రజలు నాణ్యమైన వైద్య సేవలు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



పీ.డీ.ఎస్.యూ , జై భీమ్ సైనిక్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 19 జూన్ 2025న రామచంద్రపురం స్థానిక వైయస్సార్ నగర్ లో కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఉచిత కంటి మరియు డెంటల్ వైద్య శిబిరం స్థానిక ప్రజలలో విశేష స్పందన పొందింది. గ్రామీణ, పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేయబడిందని జై భీమ్ సైనిక్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ రాజు, పీ. డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ నిర్వహణ వహించారు. కపిలేశ్వరపురం ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుండి డాక్టర్ యూ. పూర్ణ,సుబ్రహ్మణ్యం, సిబ్బంది కొండలరావు, విజయ్ ద్రాక్షారామ హ్యాపీ డెంట్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ పిల్లి వినయ్ కుమార్, డాక్టర్ కె.సుధ కిరణ్, సిబ్బంది శ్రీనివాస్, కె. మౌనిక తమ విలువైన సేవలను అందించారు. కంటికి సంబంధించి వందమంది పైగా, డెంటల్ యాభ్బై మంది పైగా టెస్ట్ చేసుకున్నారని డాక్టర్స్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ తండ్రి వాసం శెట్టి సత్యం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, శ్రీధర్, ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రిశ్వంత్ రాయ్, జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు యు.శివ, జనసేన నాయకులు నల్లా వెంకటేష్, గిరి ,భీమ్ సైనిక్ నాయకులు పి.రాజ్ కుమార్ , మెడికల్ రిప్రజెంట్ మర్రి ప్రసాద్, అరోగ్య సురక్ష మెడికల్ షాపు కరీం, జమాతే ఇస్లాం హిందూ శాఖ అధ్యక్షులు హహ్మద్ అలీష, టీడీపి సీనియర్ నాయకులు పంపిన శ్రీను, ఎల్లూరి యేసు దాసు, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. యువత సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

స్థానికులు భారీ సంఖ్యలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజల అభినందనలు వెల్లువెత్తాయి. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి, సహకరించిన సంస్థలకు, మరియు చొరవ చూపిన విద్యార్థులకు, కార్యకర్తలకు పి డి ఎస్ యూ మరియు జై భీమ్ సైనిక్ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దా ప్రసాద్, అంబటి కృష్ణ, బుంగ కళ్యాణ్, సబ్బిడి విజయ్ కుమార్, వాన పల్లి నాగ రాజు, కరిపోతు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో 'యోగాంధ్రా'కి కూటమి నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలి

### -పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఈ నెల 21 వ తేదీన విశాఖపట్నం లోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానం లో జరగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ' యోగాంధ్రా' కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం నుండి కూటమి నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు .ఆలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ కార్యక్రమం లో హాజరుకానున్నారన్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రధాని మోడీ ఆలోచన మహెూన్నతమైనదని,యోగాంధ్రా కార్యక్రమాన్ని గ్రామ,మండల,జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి లో చేస్తూ యోగా యొక్క గొప్పతన్నాని కూటమి ప్రభుత్వం ప్రపంచానికి చాటి చెప్పిందన్నారుయోగా మనిషి మానసిక ఉల్లాసానికి తోడ్పడుతుందన్నారు. ఎన్నడూ లేని విధం గా యోగా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారం తో రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా తీర్చిదిద్ది 5లక్షల మందితో యోగా దినోత్సవ కార్యాక్రమం చేయడం సంతోషకరం అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి మండలం నుండి కార్యక్రమానికి వెళ్ళడానికి ప్రభుత్వం నుండి ఉచిత రావాణా కై బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్య భద్రత కోసం ఇంత గొప్ప కారక్రమం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ లకు పోలవరం నియోజకవర్గం తరుపున ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ధన్యవాదాలు తెలిపారు.

## సారా తయారీని విడిచిపెట్టిన తయారీదారులకు ప్రత్యేక ఉపాధి..నాటుసారా నిర్మూలన అందరి బాధ్యత..

### సారా తయారీని విడిచిపెట్టిన తయారీదారులకు రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



నాటుసారా తయారీని విడిచిపెట్టిన తయారీదారులకు ప్రత్యమ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నాటుసారా నిర్మూలనకై ప్రత్యమ్నాయ ఉపాధి కార్యక్రమం కింద డిఆర్డిఏ ద్వారా అర్హులైన 40 లబ్దిదారులకు రూ. 31.40 లక్షలు రుణాలను అందజేసారు. అనంతరం నాటు సారా రహిత జిల్లాగా ఏలూరును నిలుపుతామని, నాటు సారా జోలికి వెళ్లబోమని ప్రతిజ్ఞ కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నాటుసారా జోలికి వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం కింద ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాటుసారా విడిచిన కుటుంబాలను ఆధుకునేందుకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా సర్వే నిర్వహించి వారికి అవసరమైన ఉపాధికార్యక్రమాలు చేపట్టామన్నారు. అతి తక్కువ కాలంలోనే 40 కుటుంబాలకు రూ. 31.40 లక్షలు రుణాలు అందించగలిగామన్నారు. రుణాలు పొంది తిరిగి నాటాసారా జోలికి వెళ్లితే కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మీ కుటుంబాల నుండి ఎక్సైజ్ అదికారులుగా ఉద్యోగాలు పొందే స్థితికి మీ పిల్లలను తీసుకురావాలన్నారు. ఐఎఎస్, ఐపిఎస్ చేయాలనుకున్నా మా దగ్గరికి మీపిల్లను తీసుకువస్తే వారికి తగిన మార్గదర్శనం అందిస్తామని భరోసా ఇచ్చారు. గౌరవంగా సమాజంలో జీవనం సాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ వృత్తిని విడిచిన కుటుంబాల్లో చదువుకున్నవారు బాజ్ మేళాలో ధరఖాస్తు చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని కలెక్టర్ సూచించారు. నాటాసారా తయారీపై 14405 టోల్ ఫీ నెంబరుకు సమాచారం అందించాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా తయారీకి సంబంధించి 745 కేసులు నమోదు చేసి 754 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ నాటుసారా ఆరోగ్యానికి, సమాజానికి హానికరమన్నారు. నాటుసారా జోలికి వెళ్లకుండా ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో సమాజంలో గౌరవ ప్రధంగా జీవించేందుకు చక్కటి బాటలు వేసుకోవాలన్నారు. పాల వ్యాపారమే కాకుండా మిగిలిన చక్కటి వ్యాపారం కూడా చేపట్టాలని సూచించారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ బి. శ్రీలత మాట్లాడుతూ నాటుసారా రహిత గ్రామాల్లో ప్రత్యమ్నాయ ఉపాధి మార్గాలను జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో నాటుసారా తయారీకి సంబంధించి 132 కుటుంబాలను గుర్తించామని వాటిలో 40 కుటుంబాలకు ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంకు రుణాలు కింద రూ. 31.40 లక్షలు అందించడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా నవోదయం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో జిల్లా కలెక్టర్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు.

నాటుసారా విడిచిపట్టి ప్రత్యామ్నాయ ఉపాధి చేపట్టిన పలువురు అభిప్రాయాలు..

చాట్రాయి మండలం పోతనపల్లికి చెందిన బనవాతు రాజకుమారి మాట్లాడుతూ గతంలో నాటుసారా కాసేవాళ్లమని ప్రస్తుతం ఆదారిని విడిచిపెట్టి మంచిమార్గంలో జీవించేందుకు ప్రభుత్వం అందించిన సహాయాన్ని అందిపుచ్చుకున్నామన్నారు. తన భర్త బి.టెక్, తాను బి.ఇ.డి చేశాన్నారు. ప్రస్తుతం పాడిగేదెలు పెంచుకుంటున్నామని, ప్రస్తుతం ఉన్నతి ద్వారా 50 వేలు రూపాయలు రుణం పొందామని తద్వారా పాల వ్యాపారం నిర్వహించుకుంటున్నామన్నారు. నూజివీడు మండలం ఓగిరాల తండాకు చెందిన భూక్యా రత్నకుమారి మాట్లాడుతూ నాటుసారా జోలికి వెళ్లకుండా పాలవ్యాపారం చేసుకునేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఉన్నతి ద్వారా పొందిన రూ. 50 వేలతో ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటామన్నారు. వీటితోపాటు తమకు ఉన్న కొన్ని మేకలను పెంచుకుంటామన్నారు. నూజివీడు మండలం పోలసానిపల్లి కి చెందిన ఇంజమల విజయ్ అనే మహిళ మాట్లాడుతూ నవోదయం కింద జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. తాను చిన్న వయస్సులోనే వివాహం చేశారని, తన భర్త డ్రైవింగ్ చేస్తారని చాలీచాలనీ ఆదాయంవున్న తాము పిల్లల చదువుకోసం నాటుసారా తయారీ చేపట్టామన్నారు. అయితే తమ ఇద్దరు పిల్లలు బాగానే చదువుకుంటున్నారన్నారు. ఈలోగా నవోదం ద్వారా కిరాణాషాపు ఏర్పాటుకు రూ. 2 లక్షల రూపాయలు రుణం అందించారని దీనితో కిరాణా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటామన్నారు. ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం కు చెందిన జి. ధనలక్ష్మి భర్త వెంకట్రావు ఈ కార్యక్రమానికి హాజరై కరోనాసమయంలో తప్పని పరిస్థితిలో ఆదాయం కోసం నాటుసారా జోలికి వెళ్లి తప్పుచేశామన్నారు. తిరిగి తాము ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయలతో కిరాణా వ్యాపారం చేసుకుని సమాజంలో గౌరవంగా జీవిస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ కమీషనర్లు కె.వి.ఎన్. ప్రభుకుమార్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జి. పాండురంగారావు, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, పలువురు ఎక్సైజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ నుమర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సమాచార పౌర సంబంధాధికారి యు. సురేంద్ర

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా ప్రజలలోనికి తీసుకువెళ్లేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లా సమాచార పౌర సంబంధాధికారి యు . సురేంద్ర కు సూచించారు. ఏలూరు జిల్లా సమాచార పౌర సంబంధాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సురేంద్ర కలెక్టరేట్లో గురువారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి సురేంద్రకు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను అమలు చేస్తున్నదని, వాటిని ప్రజలందరికీ తెలిసేలా, అర్హులైన ప్రతీ ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. సమాచార శాఖ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పనిచేయాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు ఉన్నారు.

## జిల్లాలో 332 స్వయం సహాయక సంఘాల మహిళలు రెడ్ క్రాస్ సొసైటీ జీవిత సభ్యత్వం

### రెడ్ క్రాస్ సొసైటీ కి రూ.5,44,450 చెక్కు అందచేత - కలెక్టర్ పి ప్రశాంతి


ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, 332 మంది డ్వాక్రా మహిళలు జీవిత సభ్యత్వం తీసుకోవడం ఎందరికో స్ఫూర్తి కలిగిస్తోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ లో డిఆర్డీఏ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి ఆధ్వర్యంలో రూ.5,44,450 ల చెక్ ను కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలు డా గన్ని మహాలక్ష్మి కి అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇందు కోసం అన్ని వర్గాల ప్రజలను స్వచ్ఛందంగా భాగస్వామ్యం చేసే విధంగా సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పరిధిలో 18 మండలాల సమాఖ్యల ద్వారా గ్రామ సంఘాల మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 332 స్వయం సహాయక సంఘాల మహిళలు (డ్వాక్రా సంఘాల సభ్యులు) రూ.3 , 65, 200 రూపాయలు లు జీవిత సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా పలు అభివృద్ధి పనులను, చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. వాటిని మరింత సమర్థవంతంగా ప్రజల్లో కి తీసుకొని వెళ్లడంలో సభ్యులు కీలకం అన్నారు. అదే సమయంలో రెడ్ క్రాస్ కార్యకలాపాల్లో తమ వంతుగా రూ.1,79,250 లు ఆర్థిక సహాయం అందచేశారనీ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాల్లో ఉన్న వారిని, విద్యా సంస్థలను, విద్యార్థులను సభ్యత్వం తీసుకోవడం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంలో డిఆర్డీఏ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి , రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలు డా గన్ని మహాలక్ష్మి , అదనపు పిడి వై. సత్యం నాయుడు, రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ పి రాంబాబు లు పాల్గొన్నారు.

## అకిరా మియావాకి తోటల పెంపకాన్నీ విస్తృత పరచాలి - కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాబోయే వర్షాకాలంలో జిల్లాలో మొక్కలు నాటుటకు అనువైన పరిస్థితులు నేపథ్యంలో "అకిరా మియావాకి" పద్ధతిలో మొక్కలు నాటడం ద్వారా దట్టమైన అడవులు పెంచడానికి విస్తృత ప్రచారం కల్పించి , జిల్లాలో ఈ పథకం విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ "అకిరా మియావాకీ" విధానం ద్వారా జిల్లా లోని అన్ని మండలాలలో గుర్తించిన ప్రదేశాలలో మొక్కలు పెంచుటకు గత సంవత్సరం సెప్టెంబరు నెలలో మొదలు పెట్టడం జరిగినదనీ కలెక్టర్ తెలియ చేశారు. కనీసం 25 సెంట్లు స్థలంలో 2700 మొక్కలు పెంచడానికి రూ.4.82 లక్షల అంచనాలతో పనులు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. అకిరా మియావాకి పెంచే విధానం అంటే అకిరా మియావాకీ విధానంలో ముందుగా ఎంచుకున్న ప్రదేశంలో 2 అడుగుల లోతు వరకు దున్ని భూమిని సిద్ధం చేసుకోవాలి. అందులో కొబ్బరి పీచు వర్మీ కంపోస్టు, ఆవుపేడ, మూత్రం కలిపి బాగా తిరగ గోట్టాలి. మొక్కకు మొక్కకు అర అడుగు దూరంలో ఒకటిన్నర నుండి రెండు అడుగుల ఎత్తుగల మొక్కలు నాటడం జరుగుతుంది. ఏడు నెలలు పూర్తి అయ్యే సరికి మొక్కలు సుమారు 4 నుండి5 అడుగులు ఎత్తు పెరుగుతాయి. వరిపొట్టు గడ్డిని పరిచి బిందు సేద్యం ద్వారా నీరు సమృద్ధిగా అందిస్తూ కనీసం రెండేళ్ళ పర్య వేక్షిస్తే దట్టమైన అడవి ఏర్పాడుతుందన్నారు. ఇందులో గానుగ, చింత, ఉసిరి, సీతాఫలం, వేప, నేరేడు, జామ, పనస, రావి, మొదలగు 26 రకాల మొక్కలను నాటుకోవచ్చుఅని తెలియ చేశారు

ప్రజాభూమి


## దయానంద సరస్వతి ఆశ్రమం కు సీలింగ్ ఫ్యాన్ అందజేత




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలోని స్థానిక శ్రీ స్వామి దయానంద సరస్వతీ సేవ ఆశ్రమంకు తిరుమాలి గ్రామమునకు చెందిన వంగలపూడి హరీష్ బాబు పుట్టినరోజు సందర్భంగా సీలింగ్ ఫ్యాన్ ను ఉచితంగా అందజేశారు. ఆశ్రమంలోని పిల్లలకు ఉదయం అల్పాహార విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ నా పుట్టినరోజున ఆశ్రమంలో పిల్లలతో గడపడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

## 99 టీ వి రిపోర్టర్ ని పరామర్శించిన వీఆర్వో కిషోర్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన 99 టీవి రిపోర్టర్ డాక్టర్ దొడ్డి శ్రీనివాస్ ని వీఆర్వో కిషోర్ గురువారం పరామర్శించారుఇటీవల ప్రమాదానికి గురై ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి యోగ క్షేమలు అడిగి తెలుసుకున్న జిల్లా విఆర్ఓ సంఘం ప్రెసిడెంట్ కిషోర్ శ్రీనివాస్ మీడియా పరంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల దృష్టిలో అధికారుల దృష్టిలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించు కున్నారని అన్నారు త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారములు అందిస్తానని హామీ ఇచ్చారు.

## గుడ్ ఫ్రెండ్స్ చారిటీ రెండోవ వార్షికోత్సవం




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం లో గుడ్ ఫ్రెండ్స్ చారిటీ అడ్మిన్ టీమ్ మాట్లాడుతూ వార్షికోత్సాన్ని పురస్కరించుకొని మానవ సేవయే మాధవ సేవ అనే ఉద్దేశంతో పేదవారి ఆకలి తీర్చటానికి పిఠాపురంలో రైల్వే స్టేషన్, ఉప్పాడ బస్టాండ్, ఇందిరానగర్ మరియు కాకినాడ లో సుమారు 500 మందికి ఆహార పొట్లాలు ఈ రోజు పంపిణీ చేశామని అన్నారు. ఇప్పటివరకు మా ఈ గుడ్ ఫ్రెండ్స్ చారిటీ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో 110 కుటుంబాలకు బియ్యం, కిరాణా మరియు కురకాయలు అందచేటం జరిగింది అని తెలియచేశారు,అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కొంత మందికి సుమారు 10 లక్షలు రూపాయలు నగదు రూపంలో కూడా సహాయం చేయటం జరిగింది అని అన్నారు.అనంతరం ఇందిరానగర్ 9వ వార్డులో నివాసం ఉంటున్న బిద్దె అన్నపూర్ణ ఆమెకు భర్త లేడు ఇద్దరు కుమారులు అందులో ఒకరు దర్శన్ ఇమ్మాన్యేలు అతని వయసు 13 సంవత్సరాలు స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు అతనికి 3 నెలల క్రితం గుండెపోటు వచ్చింది అప్పుడు వాళ్ళ అమ్మ అక్కడ చుట్టుప్రక్కల వారు వెంటనే స్పందించి రాజమండ్రి రమేష్ హాస్పిటల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించారు సుమారు 3.5 లక్షలు ఖర్చు అయింది వాళ్ళ పరిస్థితి తెలుసుకున్న గుడ్ ఫ్రెండ్స్ చారిటీ వారు ఆ కుటుంబానికి సుమారు 3 నెలలకు సరిపడే కిరాణా సామగ్రి, కురకాయలు, బియ్యం బస్తాలు మరియు కొంత నగదును అందచేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అల్లవరపు నగేష్ మాట్లాడుతూ ఆ కుటుంబం పరిస్థితి చాలా దీన స్థితిలో ఉంది వాళ్లకు ఏదో ఒక రూపంలో సహాయం చెయ్యాలని ఈరోజు గ్రోసరీస్ ఇవ్వటం జరిగింది. అలాగే స్వచంద సంస్థలు మరియు దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆ కుటుంబానికి సహాయం చేయాలని తెలియచేశారు. ఈ విధంగా ప్రతీ ఒక్కరూ స్పందించి మనకున్న దానిలో కొంత భాగాన్ని ప్రక్కవారికి సహాయం చేయాలని అన్నారు, గుడ్ ఫ్రెండ్స్ చారిటీ అడ్మిన్ టీమ్ మరియు చారిటీ సభ్యులు అందరికీ పిఠాపురం ప్రజలు అందరి తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ క్రమంలో సంస్థ సభ్యులు పబ్బిరెడ్డి నాగచక్రం, మేకా సూర్యప్రకాశ్,కోపల్లె వెంకట శేషగిరిరావు, బురే సురేష్ బాబు, మల్లిపూడి ఆదిలక్ష్మి, ఎర్రం సుమ, కొల్లు అంజనీ దేవి మరియు ఇందిరానగర్ ప్రజలు పాల్గొన్నారు.

## బాదం మాధవ గవర్నమెంట్ హై స్కూల్ ప్లస్లో పిల్లల రూపంలో యోగాంధ్ర

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పిఠాపురం బాదం మాధవ గవర్నమెంట్ హై స్కూల్ ప్లస్ నందు యోగాంధ్రన్ని పురస్కరించుకుని పిల్లలను యోగాంధ్ర రూపంలో కూర్చోబెట్టి ప్రపంచానికి సాటి చెప్పే లాగా పిల్లలను తయారు చేశారు.యోగా గురు వనం సత్యప్రియ ఆధ్వర్యంలో నిర్వహించినందుకు స్కూల్ ప్రిన్సిపల్ పిఠాపురం మండల ఆఫీసర్ గంట శ్యామ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిడి మంగయ్యమ్మ, పిడి శేష్ కుమారి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రీషన్లకు ముందు జాగ్రత్తగా ఎలక్ట్రిషన్ వర్కర్స్ కిట్లు పంపిణీ




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం పిఠాపురం శాసనసభ్యులు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు భవన నిర్మాణ ఎలక్ట్రిషన్ ప్రతి ఒక్క కార్మికుడికి ముందు జాగ్రత్తగా పనిలో ఉన్నప్పుడు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఈ కీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్రావు మాట్లాడుతూ పిఠాపురం మండలం మల్లం గ్రామంలో జన సైనికుడు కరెంటు షాక్ కొట్టి మరణించిన ఎలక్ట్రిషన్ లా మరలా అటువంటి దురదృష్టవ సంఘటన జరగకూడదని పిఠాపురం నియోజకవర్గంలో 320 మందికి ఎలక్ట్రిషన్ వర్కర్స్ కి తన సొంత డబ్బులు 16 లక్షలతో కిట్లు అంబేద్కర్ భవన్లో అందించడం జరిగింది.అనంతరం జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్ మాట్లాడుతూ కార్మికులను పట్టించుకున్నది ఎవరైనా ఉన్నారంటే అది ఒక పవన్ కళ్యాణ్ అని ఒక ఎలక్ట్రిషన్ కార్మికుని మరణం వలన ఒక కుటుంబం రోడ్డు పాలు అయింది కాబట్టి మరి ఒక కుటుంబం అలా కాకూడదని పవన్ కళ్యాణ్ ముందు చూపుతో ఎలక్ట్రిషన్ లందరికీ తన సొంత 16 లక్షలు ఖర్చుతో వేయించి 320 మందికి కిట్లు అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఈస్టర్ గోదావరి డెల్టా చైర్మన్ మురాలశెట్టి సునీల్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చెల్లుబోయిన ప్రమీల నాగేశ్వరరావు,కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ మేళం బాబి, చెల్లుబోయిన సతీష్,మార్కెట్ యార్డ్ చైర్మన్ వక్కపల్లి దేవి సూర్యప్రకాష్, ఎస్సి సెల్ దానం లాజర్ బాబు,బి. ఎన్.రాజు,జన సైనికులు వీర మహిళలు, ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రమణ రాజు, లేబర్ ఆఫీసర్,పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి:డా. చప్పిడి.

ప్రజాభూమి,రామచంద్రపురం.

ప్రతి ఒక్కరు డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చప్పిడు వెంకటేశ్వరరావు సూచించారు. ఈ మేరకు గురువారం కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై మద్దా వికాష్ అధ్యక్షతన డేయేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం వ్యాధి సోకకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను గూర్చి గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు, విశిష్ట అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డయేరియా వ్యాధి ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణ వలన, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు, సరిగ్గా ఉడకని మాంసపు ఆహారం వలన ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ వేడి వేడి ఆహార పదార్థాలను తినడం వలన ఈ వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని ముఖ్యంగా పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందువలన రోటా వైరస్ టీకా పిల్లలకు వేయించినట్లయితే వారికి వ్యాధి సోకకుండా ప్రమాదం తక్కువగా ఉంటుందని అలాగే మన ఇంటి పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు డయేరియా సోకినట్లు




అనుమానంగా ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న వైద్యుని వద్దకు వెల్లి తగిన వైద్యం చేయించుకోవాలని తెలిపారు . క్లబ్ గవర్నర్ ఆలై పెంకె గోవిందరాజు మాట్లాడుతూ జంక్ ఫుడ్ లను తినడం మాని ఆరోగ్యకరమైన ఇంట్లో చేసిన వంటకాలు వేడివేడిగా తినాలని, తలనొప్పి, జ్వరం, సాధారణ నొప్పులు మరియు నొప్పులు మరియు అలసట వంటి ఇతర లక్షణాలు కూడా ఉండవచ్చని. పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉన్న చోట ప్రయాణీకులకు అతిసారం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, డి సి టి అలై కిరణ్ కుమార్ , డిస్ట్రిక్ట్ చైర్మన్ అలై వనుం ఉపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అలై శ్రీదేవి, అలై రజని గౌరి, అలై కుమార్, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై భద్రం, అలై సి హెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసన పోటీలలో రాష్ట్ర స్థాయి లో విజేతలను అభినందించిన కలెక్టర్ ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగా ఆంధ్రా వివిధ ఆసనాలు విభాగంలో తూర్పు గోదావరి జిల్లా తరపున పాల్గొని విజేతలుగా నిలవడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన అవార్డులు, సర్టిఫికెట్ లను కలెక్టర్ చేతుల మీదుగా ఆయుష్ అధికారులు అందచేశారు. ఈ సందర్భంలో తూర్పు గోదావరి జిల్లా తరపున ప్రాతినిధ్యం నేపధ్యంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి కి రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన మెమెంటో ను ఆయుష్ అధికారులు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన తండ్రి కొడుకులు మరింత మందికి ప్రేరణ కల్పించడం జరిగిందన్నారు. గత 30 రోజులుగా జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్న యోగా సాధన కార్యక్రమం లో స్వచ్ఛందంగా పాల్గొనడం, యోగా అభ్యాస ప్రక్రియ చేపట్టం జరిగిందని తెలిపారు.


11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయం నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించిన యోగాంధ్ర యోగాసనా పోటీలలో తూర్పుగోదావరి జిల్లా తరపున రాజమహేంద్రవరానికి చెందిన యోగా గురువు కర్రి నాగ వెంకట శ్రీధర్ కుటుంబం జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగిందనీ తెలిపారు.

జూన్ 16, 17, 18 తేదీల్లో విజయవాడ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో 35 సంవత్సరముల పైబడిన వారి విభాగంలో యోగ షార్ట్ ఫిలిం లో ద్వితీయ స్థానం, యోగ ఫోటోగ్రఫీ విభాగంలో తృతీయ స్థానం సాధించగా శ్రీధర్ కుమారుడు కార్తీక్ రామచంద్రా 10 నుంచి 18 సంవత్సరముల విభాగంలో యోగ ఫోటోగ్రఫీ విభాగంలో ప్రథమ స్థానం , షార్ట్ ఫిలిం విభాగంలో తృతీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం తో పాటు మానసిన వత్తిడికి దూరం చేయడం సాధ్యం అవుతుందని తెలిపారు.ఈ సందర్భంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, సిపిఓ జాయింట్ డైరెక్టర్ ఎల్ అప్పల కొండ, ఆయుష్ వైద్యులు డా. కె.సీహెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి. కేజియ లు పాల్గొన్నారు.

## బదిలీల ప్రక్రియ పూర్తి హేతుబద్ధంగా కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలి

### సచివాలయ ఉద్యోగుల బదిలీ ల పై కలెక్టర్ సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ కార్యదర్శుల బదిలీ ప్రక్రియ పూర్తి హేతుబద్ధత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో పనిచేస్తున్న వారి బదిలీలను కాకినాడ, ఏలూరు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా ఒకే చోట పనిచేయుచున్న సచివాలయ ఉద్యోగాలను బదలీ చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 16 వ తేదీన మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు, మండల అభివృద్ధి అధికారులు వారి ఆధీనంలో పని చేస్తున్న సిబ్బంది వివరాలు హేతుబద్ధత కలిగి ఉండేలా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా వారి వద్ద పనిచేసే సిబ్బంది వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవడం జరిగిందని, వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి నిర్ధారణ చేయాలన్నారు. కార్యదర్శుల బదిలీలు మరియు నియామకాలకు సంబంధించిన సూత్రాలు మరియు విధానాలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని స్పష్టం చేశారు.

2025 మే 31 నాటికి గ్రామ / వార్డ్ సచివాలయంలో 5 సంవత్సరాలు నిరంతరం పనిచేసిన సిబ్బందినీ తప్పనిసరిగా బదిలీ చేస్తారన్నారు. గ్రామ / వార్డు సచివాలయంలో 5 సంవత్సరాలు పనిచేస్తున్న వారే కాకుండా చేసిన ఇతర సిబ్బంది కూడా వ్యక్తిగత అభ్యర్థనపై బదిలీకి అర్హులు అని పేర్కొన్నారు. స్థానికులను స్థానిక మండలంలో నియమించకూడదనే నిబంధన ఉన్నట్లు తెలిపారు.

జిల్లా ప్రధాన అధికారులు ( పి ఆర్, ఆర్ అండ్ బి రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల హెచ్ఓడిల ద్వారా , అదే విధంగా మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు వద్ద గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారి సర్వీస్ వివరాలను సేకరించి, ఎటువంటి తప్పులు దొర్లకుండా ఆన్లైన్ మాడ్యూల్ లో అప్లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. సిబ్బంది బదిలీ ప్రక్రియ లో హేతుబద్ధీకరణ ప్రకారం ఆయా శాఖలకు, కె పురపాలక సంఘాల కి మంజూరు చేయబడిన పోస్టులకు వ్యతిరేకంగా స్పష్టమైన ఖాళీలను చూపాల్సి ఉంటుందని తెలియ చేశారు.

జిల్లా పరిధిలోని కార్యాచరణ షెడ్యూల్ సంబంధిత జిల్లా హెచ్ఓడి ద్వారా జూన్ 16 నుండి 18, 2025 వరకు సంబంధిత సిబ్బంది వివరాలు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన హేతుబద్ధీకరణ మాడ్యూల్లో డేటా సంగ్రహణ కు అనుగుణంగా అభ్యర్థన బదిలీ మాడ్యూల్లో అభ్యర్థన ను పరిగణన లోనికి తీసుకొని బదిలీని వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆయా సచివాలయానికి చెందిన ఉద్యోగి (ఫంక్షనరీ) ,, జూన్ 22 నుండి 24 వరకు తప్పనిసరి (5 సంవత్సరాలు పూర్తి చేసిన) జాబితా యొక్క ధృవీకరణ మరియు ప్రాధాన్యతను అనుసరించి ఆన్లైన్ అభ్యర్థన దరఖాస్తులు చేసుకోవలసి ఉంటుందన్నారు. తదుపరి జూన్ 25 నుండి 29 వరకు బదిలీలు %ం% పోస్టింగ్లను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జూన్ 30 లేదా అంతకు ముందు ఏదైనా ఫిర్యాదు ఉంటే మరియు వాటిని పరిష్కరించడం కోసం అభ్యర్థనను జూన్ 30 లోగా పంపించాలి అని పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఏలూరు జిల్లా, కాకినాడ జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది బదిలీలు చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. దివ్యాంగులు, కారుణ్య నియామకాలు పొందిన వితంతు మహిళా ఉద్యోగులు, దివ్యాంగులు , భార్య భర్తలు ఉద్యోగులు, అదనపు పోస్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల విషయంలో కొన్ని పరిమితులకు లోబడి బదిలీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకు సంబంధించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే సమయంలో సరైన సమాచారం అప్లోడ్ చేసే బాధ్యత ఉద్యోగి పై, అవి సక్రమంగా ఉన్నది లేనిది ఆయా ఉన్నతాధికారులదే అన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జీ జాయింట్ కలెక్టర్/ జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతా మణి, డివిజనల్ అభివృద్ధి అధికారులు. పి వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మహమ్మద్ అలీ, డి టి పద్మావతి లు పాల్గొన్నారు

## కార్మిక హక్కులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకమే - కేంద్ర కార్మిక సంఘాలు

**నిరుద్యోగం, అకాల మరణాలు పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమా**

**కార్మికులందరికి 26వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులకు వ్యతిరేకంగా పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాకినాడ కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో పని గంటలను పెంచుతూ చేసిన నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, 139 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని అవహేళన చేస్తూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 10 గంటల పనివిధానం అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరం 12 లక్షల 50వేల మంది కార్మికుల ఉద్యోగాలు పోయి నిరుద్యోగం రాష్ట్రంలో తాండవిస్తుందని హెచ్చరించారు. ఇందుకు వ్యతిరేకంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే నిరుద్యోగులందరూ కార్మికులతో కలిసి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. మహిళలకు పగటిపూటే రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం, శ్రామిక మహిళలను రాత్రి వేళల్లో పనిచేయించడాన్నీ మనుకోవాలన్నారు. అనేక శాస్త్రీయ పరిశోధనలు అధిక పనిగంటలు కార్మికుల పాలిట యమపాశాలని ఘోషిస్తున్నా చంద్రబాబు చెవికి ఎక్కడంలేదని, పారిశ్రామిక మిత్రుల ప్రయోజనాలే కూటమి పెద్దలకు ముఖ్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టీ.రాజా, అజయ్ కుమార్, నక్కా గంగాధర్, నాగేశ్వరరావు, ఏపీఎంఎస్ఆర్ యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఆర్ రఘువులు, గోపాలకృష్ణ, రాము, ఏఐటీయూసీ నాయకులు కే . వి . రామయ్య, బంగారు రాజేష్, సత్యనారాయణ, కే సత్యనారాయణ, ఏఐసీసీటీయూ నాయకులు గుబ్బల నాగేశ్వరరావు, ఐఎన్టీయుసి నాయకులు బషీర్, వి.సాయి, వి.రమణ, సుదీప్, శంకర్ పాల్గొన్నారు.

## అమరావతి అవినీతిపై న్యాయ పోరాటం: విపి ఏ వి

**ప్రజా భూమి బ్యూరో, అనంతపురం**



వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక (వి పి ఏ వి) జిల్లా అధ్యక్షుడు గంటల నారాయణరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు గురువారం తన కార్యాలయం నందు ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు, ప్రెస్ క్లబ్ అనంతపురం నగరంలో, "అమరావతి అవినీతిపై న్యాయ పోరాటం" అనే అంశంపై "రౌండ్ టేబుల్ సమావేశం" జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ప్రముఖ రాజకీయ విశ్లేషకులు "చింతా రాజశేఖర్ రావు" విజయవాడ నుంచి హాజరవుతున్నారన్నారు. వారితో పాటు ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సాకే శైలజనాథ్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ రమణ, న్యాయ వాదులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పాల్గొంటున్నారు.

## ఎఫ్ ఏ సి తాసిల్దారుగా సురేష్ బాబు

**ప్రజా భూమి, ధర్మవరం ప్రతినిధి**



పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న నటరాజ్ చిలమత్తూరు మండల తాసిల్దారుగా ఇటీవల బదిలీ అయ్యారు. తదుపరి వీరి స్థానంలో తహసిల్దారుగా ప్రభుత్వం ఎవరిని నియమించలేదు. దీంతో పరిపాలన విభాగం పాలనలో భాగంగా ఉప తహసిల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న సురేష్ బాబును ఫుల్ అడిషనల్ చార్జ్ ఎమ్మార్వో గా ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో వారు పదవి బాధ్యతలను స్వీకరించడం జరిగింది. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ, మండలంలోని ప్రజలకు,పట్టణ ప్రజలకు సమస్యలను పరిష్కరించడంలో తాను కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు అండగా ఉంటానని, చట్టపరంగా న్యాయపరంగా అందరికీ న్యాయం చేకూర్చుతానని తెలిపారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది సహాయ సహకారములతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తదుపరి కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు,ఆర్ ఐ, సిఎస్డీటి తదితరులు నూతన ఎఫ్ఎసి తాసిల్దార్ సురేష్ బాబుకు శుభాకాంక్షలు అని తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి కంటి విభాగ సామాగ్రి విరాళ పంపిణీ

### స్పందన హాస్పిటల్ డాక్టర్ బషీర్,డాక్టర్ సోనియా

**ప్రజా భూమి, ధర్మవరం ప్రతినిధిధి**



ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని కంటి విభాగానికి అవసరమైన సామాగ్రిని స్పందన ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ బషీర్,డాక్టర్ సోనియా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సుమారు 40 వేల రూపాయలు విలువచేసి విజన్ చార్టర్,ట్రయల్ ఆప్టికల్ బాక్స్, డైరెక్ట్ ఆప్తాల్మిక్ స్కోప్,కలర్ విజన్ చార్ట్, నియర్ విజన్ చార్ట్ తదితర కంటి సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ మాధవి కు అందజేశారు. ఈ సందర్భంగా బషీర్, సోనియా మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వందలాదిమంది రోగులు వస్తుంటారని, అందులో భాగంగా కంటికి సంబంధించినటువంటి ఈ సామాగ్రి డాక్టర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సామాజిక సేవలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని తాము చేపట్టడం జరిగిందని తెలిపారు. తదుపరి సూపర్డెంట్ డాక్టర్ మాధవి,ఆసుపత్రి వైద్యులు స్పందన హాస్పిటల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఉదయభాస్కర్, ప్రభుత్వ వైద్యులు నజీర్, రాముడు,హరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టిసిలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న హెచ్ఎంల పైన చర్యలు తీసుకోవాలి

### పిఎస్‌యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మొండి నందకిషోర్

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



ధర్మవరం పట్టణంలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు టీసీలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న హెడ్మాస్టర్ లపై వెనివెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయ అధికారిని సుజాతకు పిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మొండి నందకిషోర్ తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు టీసీలు ఇవ్వడానికి విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. అసలే పేదవాళ్లే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని వారు గుర్తు చేశారు. అలాంటి విద్యార్థులపై డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి 400 నుంచి 700 వరకు డబ్బులు ఇస్తేనే మీకు టీసీలు ఇస్తామని పాఠశాల హెచ్ఎంలు తెలపడం దారుణమని తెలిపారు. పాఠశాల అభివృద్ధి చేయడానికి ఈ డబ్బులు వసూలు చేస్తున్నామని హెడ్మాస్టర్లు చెబుతున్నారని, మరి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రభుత్వ పాఠశాలలకు అనేక పథకాలను ప్రవేశపెట్టిన విషయం మరిచారా అని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల డబ్బులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ఈ రకంగా ప్రభుత్వ పాఠశాలల్లో డబ్బులు వసూలు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో టీసీలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. లేనిపక్షంలో టిసిలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు అశోక్, గుణవరన్,ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రాలయ హుండీ ఆదాయం 8.16 లక్షలు.

**ప్రజా భూమి, లేపాక్షి:**



ప్రపంచ పర్యాటక చిత్రపటంలో పేరెన్నిక గన్న లేపాక్షి వీరభద్రాలయం హుండీ గురువారం లెక్కించారు. వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమా నందన్, ఆలయ కార్య నిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు హుండీ లెక్కింపు కొనసాగింది. 8,16,341 హుండీ ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో కంటే హుండీ ఆదాయం పెరిగిందన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ కృషితో ఆలయానికి వచ్చే పర్యాటకుల సంఖ్య దినదినాభివృద్ధి చెందిందన్నారు. శివరాత్రి, దసరా ఉత్సవాల సమయంలో దేవాలయ ప్రచారం మరింత ప్రచారం కావడంతో పర్యాటకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ వస్తోందన్నారు. దీంతో హుండీ ఆదాయం బాగా పెరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి నరసింహారాజు, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నగరంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు ట్యాబ్ ల పంపిణీ :ఎంపీ అంబికా , ఎమ్మెల్యే దగ్గుపాటి

**ప్రజాభూమి బ్యూరో, అనంతపురం**



అనంతపురం నగరంలో గురువారం మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 720 మంది ఆర్పిలకు ట్యాబ్ లు మంజూరు కాగా, అనంతపురం నగరంలో 120 మందికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్పిలకు ట్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఈరోజు వారు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది సీఎం చంద్రబాబు వలనేనన్నారు. మెప్మాలో ఆర్పీలు గతంలో అన్ని మాన్యువల్ గా తమ పని చేసేవారని ఇప్పుడు ట్యాబ్ ల ద్వారా డిజిటలైజేషన్ అవుతుందని, పని వేగవంతంగా, సులభంగా మారుతుందన్నారు. ఒక్కో ట్యాబ్ 30 వేల రూపాయల ఖరీదు చేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ప్రతి ఇంట్లో ఒక్క ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మహిళలు కూడా ఎంటర్ ప్రెన్యూర్ గా మారాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు తల్లికి వందనం పథకం ద్వారా ఈరోజు ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. అయితే మంత్రి నారా లోకేష్ పిల్లల నుంచి 2వేల తీసుకుంటున్నారంటూ విమర్శలు చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. మంత్రి నారా లోకేష్ ఒక క్రమశిక్షణ కల్గిన కుటుంబం నుంచి వచ్చారని, ఆయనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదివి.. ఎంతో క్రమ శిక్షణతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. కేవలం పాఠశాల అభివృద్ధి కోసం మాత్రమే 2వేల రూపాయలు తీసుకుంటున్నారని, ఈ పథకం పై విమర్శలు చేస్తే మహిళలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విశ్వజ్యోతి, సిటీ మిషన్ మేనేజర్ కాటమయ్య, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, నాగసుధ, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం లో హరీష్ బాబుకు వినతిపత్రం అందజేసినగ్రామ/వార్డు సచివాలయ సంఘం

### బదిలీలపై న్యాయసమ్మతమైన పరిష్కారానికి కృషి చేస్తాం హరీష్ బాబు

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ/వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు దృష్టికి ఈరోజు తీసుకెళ్లారు. ధర్మవరం పట్టణంలో మంత్రి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, AP Village & Ward Secretariat Services Association రాష్ట్ర అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మరియు ప్రధాన కార్యదర్శి పులిబండ్ల నరసింహారావు పాల్గొన్నారు. వారు హరీష్ బాబును కలిసి,ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన G.O. Ms. No% 5, తేదీ: 12.06.2025 లోని నిబంధనలపై తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు విధుల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన తరువాత తప్పనిసరిగా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలనే నిబంధన పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ఉద్యోగుల కుటుంబ జీవితంపై, పిల్లల చదువు, గృహ ఆర్థిక స్థితి మరియు సామాజిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అలాగే ఉద్యోగులు పుట్టి పెరిగిన స్వగ్రామ ప్రాంతాల్లోనే సేవలందించగలగడం వల్ల వారు సామాజికంగా, కుటుంబపరంగా సుస్థిరంగా ఉండగలుగుతారని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ఉద్యోగుల అభ్యర్థనను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత జీవోపై మానవతా దృక్పథంతో పునఃసమీక్ష జరిపేలా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అలాగే సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం మా ప్రభుత్వానికి ప్రాముఖ్యత కలిగిన అంశం. ఉద్యోగుల కోణంలో చూస్తే, బదిలీల విషయంలో ఒక సరళమైన, సున్నితమైన విధానం అవసరమని నేను భావిస్తున్నాను. మీరు వినిపించిన మాటలు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం ద్వారా, ఈ జీవో పట్ల ఒక సానుకూల, న్యాయమైన పునఃసమీక్ష జరగడం కోసం మా తరఫున ప్రయత్నిస్తాం అని హామీ ఇచ్చారు.

## ధర్మవరం లో జరిగే సిపిఐ జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

### రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య

### చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు

**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



ధర్మవరం పట్టణంలో జూలై 31, ఆగస్టు ఒకటవ తేదీన నిర్వహించబోయే సిపిఐ జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య, చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, ధర్మవరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. పట్టణంలో ఎన్జీవోస్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ,శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి , చెన్నంపల్లి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుళ్లాయప్ప, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్,ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషన్స్ కార్మిక సంఘం గోవిందరాజులు, లక్ష్మీనారాయణ, తాజ్, ఆంజనేయులు , మసూద్,మహిళా సమైక్య లలితమ్మ , లింగమ్మ ,ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ఘన చరిత్ర కలిగిన పార్టీ 1925 డిసెంబరు 26న కాన్పూర్ లో స్థాపించబడిన భారత కమ్యూనిస్టు పార్టీకి ఈ ఏడాది తో వందేళ్లు పూర్తి అవుతున్నది అని తెలిపారు. సింగారు వేలు చిట్టియార్ కార్యదర్శి గా ఘాటే అధ్యక్షుడిగా తొలిసారిగా కాన్పూర్లో ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ సోషలిజం స్థాపనే ధేయంగా కష్ట జీవుల రాజ్యము రావాలనే లక్ష్యంతో ప్రారంభించబడినది అని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు భారత దేశంలో అనేక పోరాటాలు చేసిన పార్టీ అని వేరే చెప్పనవసరం లేదు అని,సిపిఐ పోరాట ఫలితంగా దేశంలో అనేక చట్టాలు వచ్చాయి అని,బ్యాంకుల జాతీయము, వెట్టిచాకిరి విముక్తి రాజ భరణాల రద్దు,శివాయ జమా చట్టం,భూసంస్కరణ చట్టం, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టాలే కాకుండా ప్రజలకు అనుకూలమైన అనేక చట్టాలు రావడంలో కీలక పాత్ర పోషించింది సిపిఐ పార్టీ అని తెలిపారు. దున్నేవాడికే భూమి కావాలని జమీందారీ జాగీర్దారి వ్యవస్థ పోవాలని భూస్వాముల వద్ద వందల వేల ఎకరాలు కేంద్రీకరించడం సరికాదని,ఆ భూములు పేదలకు పంచాలని సిపిఐ జరిపిన పోరాట ఫలితంగానే భూ సంస్కరణ చట్టం వచ్చింది అని తెలిపారు. ఈ క్రమంలో సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగర్లో జరగనున్నాయి అని,రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్నాయి అని శ్రీ సత్యసాయి జిల్లా రెండవ మహాసభలు ధర్మవరం పట్టణము నందు జూలై 31 ఆగస్టు 1న జరగనున్నాయి అని తెలిపారు. ఉమ్మడి అనంతరం జిల్లా నుంచి కొత్తగా ఏర్పాటు అయిన శ్రీ సత్యసాయి జిల్లా ఉమ్మడి జిల్లాలోని ఆ తర్వాత ఏర్పాటైన శ్రీ సత్య సాయి జిల్లాలో సిపిఐ చేస్తున్నటువంటి పోరాటాలు లెక్కలేనివి వారు స్పష్టం చేశారు. .జిల్లా కేంద్రమైన పుట్టపర్తిని కబ్జాల కోరల నుంచి కాపాడడానికి అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అనేక మంది పేదలు తలదాచుకోవడానికి జానెడు స్థలం లేని వారిని గుర్తించి వేలాదిమందితో శ్రీ సత్య జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వేలాది మందిని సమీకరించి వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పుట్టపర్తి లో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగినటువంటి పోరాటాలు అపూర్వమైనవి అని తెలిపారు. జిల్లాలో వ్యవసాయం తర్వాత ప్రధానమైన రంగం చేనేత రంగం చేనేత కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగింది అని తెలిపారు.

చేనేత రంగాన్ని కాపాడలని చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించాలని అనేక ఉద్యమాలు చేయడం జరిగింది అని, ధర్మవరం చేనేత పట్టువస్త్రాలకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని,అటువంటి చేనేతరంగాన్ని కాపాడి చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి పరచాలని సిపిఐ అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో లెక్కలేనన్ని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. కావున ఈ మహాసభలు జయప్రదానికై ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి, జయప్రదం చెయ్యాలని వారు పిలుపునిచ్చారు.

## అన్యాక్రాంతమైన మున్సిపల్ రిజర్వ్ స్థలాలను స్వాధీన పరుచుకోండి: టిడిపి నాయకులు



**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**



ధర్మవరం పట్టణంలోని ఎల్.సి.కె పురంలో మున్సిపల్ రిజర్వ్ స్థలంలో నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ లను వెంటనే మున్సిపాలిటీ వారు స్వాధీన పరుచుకోవాలి అని టిడిపి నాయకులు టిడిపి పట్టణ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్ 25 వ వార్డు ఇంచార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు తదితరులు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ,గత వైసిపి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ రిజర్వ్ స్థలాలను, రెవెన్యూ రిజర్వు స్థలాలను పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడి, కమర్షియల్ కాంప్లెక్స్ లు కట్టుకున్నారని తక్షణమే వాటిని స్వాధీనం పరుచుకోవాలని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నీ కలిసి ధర్మవరం పట్టణంలో గత వైసిపి ప్రభుత్వం హయాంలో కబ్జాలకు గురైన స్థలాలను వాటి సర్వే నెంబర్లతో సహా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ధర్మవరం పట్టణం 626 సర్వేనెంబర్ ఎల్ సి కె పురంలో కబ్జాకు గురై కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించిన మున్సిపల్ రిజర్వు స్థలాన్ని వెంటనే స్వాధీన పరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా పై సర్వే నెంబర్లు గల మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని కబ్జా చేసినట్లు హైకోర్టు కి కూడా వెళ్లడం జరిగిందని, హైకోర్టులో కూడా అనుకూలంగా తీర్పు రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి, అదేవిధంగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కూడా వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. వాటిపై విచారణ జరిపి తక్షణమే సంబంధిత మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని సీఎంఓ నుండి జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు రావడం జరిగిందని తెలిపారు. వాటిపై ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి విచారణ జరిపి తగు నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందని తెలిపారు. వాటిపై విచారణ జరిపిన అప్పటి రెవెన్యూ డివిజనల్ అధికారి అయినటువంటి వెంకట శివారెడ్డి గారు తక్షణమే మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు తెదేపా నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది అన్నారు. పైవాటిని అన్నింటిని పరిశీలించిన కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి తక్షణమే విచారణ జరిపి మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అని తెలిపా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోసాల శ్రీరాములు, కేతినేని రాజా, వల్లపు రవీంద్ర, పల్లపు శివశంకర్, అంకన్న, రామకృష్ణ, తొగట అనిల్, నాగేంద్ర, చిలిమి సూరి,క్లస్టర్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని సన్మానించిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ని గురువారం సందర్శించిన సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పోరుమామిళ్ల పరిస్థితులను వివరించారు. మహానాడు కార్యక్రమాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగిందని గుర్తు చేశారు. మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్, పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వచ్చిన తర్వాత సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా ఉందని ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులు గా విధి నిర్వహణ చాలా బాగా చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు మూడు డి.ఎ.లు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని యస్ టియు డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :




స్థానిక యస్ టియు ఆఫీస్ పోరుమామిళ్ళ నందు రీజియన్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యస్ టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపి యస్ కమిటీ కన్వీనర్ య.సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం పై దృష్టి సారించి మూడు డి.ఎలను వెంటనే విడుదల చేయాలని పదకొండవ పి .ఆర్.సి కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలని, రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు గ్రాడ్యుటీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రీజియన్ పరిధిలోని నాయకులుచంద్రహస్ రెడ్డి ,బాలరాజు, చంద్ర శేఖర్, సుబ్బారెడ్డి,గురవయ్య, రామక్రిష్ణారెడ్డి,వెంకట్రామయ్య, కస్తూరి శ్రీను వాసులు, రవీంద్రబాబు, పుల్లయ్య, ప్రదీప్,జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డాక్టర్స్ విభాగం కార్యదర్శిగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి నియామకం ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డిహర్షం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరియు ప్రముఖ వైద్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జిల్లా డాక్టర్స్ విభాగం కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా, గురువారం పోరుమామిళ్లలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల మరియు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సీఎం భాష, రాజశేఖర్, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడు రాజీవ్ భాష, జిల్లా మేధావుల ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాజులపల్లి రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, సూర్యప్రసాద్, కట్టమూరి సిరీస్, డాక్టర్ జనార్దన్ రెడ్డి, మోహన్, సతీష్ కుమార్, నారాయణరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారంరాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు వేడుకలను పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పాల్గొని అనిల్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి,పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు, యువతకు ఆదర్శం,నిరంతరం దేశం లోని ప్రజా సమస్యలపై, పోరాడుతూనే ఉంటాడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఆశాకిరణం,ధృవ తార అని,రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేసేంతవరకు వై యస్ షర్మిల రెడ్డి నేత్రత్వం లో అహర్నిశలు పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న వేంపల్లి,చక్రాయపేట, వేముల మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు రామకృ ష్ణ, రామాంజనేయులు రెడ్డి, వెంకటేష్, పులివెందుల నాయకులు ఖాదర్ బాషా, చక్రి, అక్షిత్, విజయ్, వేమయ్య,ఎన్సుయి నాయకులు చందు,ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ అగ్రి ల్యాబ్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన అధికారులు ప్రజాభూమి ఎఫెక్ట్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో వైయస్సార్ అగ్రి ల్యాబ్ లో అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజాభూమి పత్రికలో వార్త ప్రచురణ కావడంతో అధికారులు స్పందించి గురువారం వైయస్సార్ అగ్రి ల్యాబ్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను సహాయ వ్యవసాయ సంచాలకు లు ఏ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వి.వెం కట రమణారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారిని వరలక్ష్మిలు ల్యాబ్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపజేసి, గడ్డి మందును పిచికారి చేయించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసా య మార్కెట్ లోని పాడైపోయిన చీని కాయలు ఈ చుట్టుపక్కల



వేయడం వలన ఎలుకలు ఎక్కువ అయ్యాయని, అవి ల్యాబ్ లోకి వచ్చి పరికరాలను నాశనం చేస్తున్నాయన్నారు. వైయస్సార్ అగ్రి ల్యాబ్ రైతులకు ఎప్పటికీ అందుబాటులోనే ఉంటుందని ఏమైనా సమస్యలు ఉంటే రైతులు నేరుగా కలవవచ్చున్నారు. వైయస్సార్ అగ్రి ల్యాబ్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగింప చేయడం తో రైతులు ప్రజాభూమి విలేకరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇచ్చిన హామీలను నెరవేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం కార్యాల యంలో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,(బీటెక్ రవి) గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా అక్కడికి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారు ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణి లో మాట్లాడి అక్కడికక్కడే సమస్యను పరిష్కరిం పజేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతు న్నాయి. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుండ డం హర్షించదగ్గ విషయం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ప్రజా, సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాద ర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగిందన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి 15 వేల రూపాయ లలో స్కూల్ మెయింటెనెన్స్ కు 2000, మిగతా 13 వేల రూపాయలను తల్లుల ఖాతాలలో జమ చేయ డం జరిగిందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందు కు కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.

## శరవేగంగా కొనసాగుతున్న డాక్టర్.బి ఆర్. అంబేడ్కర్ మహా గురుకులం పాఠశాల పనులు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లె పరిసర ప్రాంతం నందు నూతనంగా నిర్మించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహా గురుకులంను రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మహా గురుకులం పాఠశాలను సందర్శించి 15 రోజుల్లోపు మౌలిక వసతులు ఏర్పాటు చేయవలెను అని ఆదేశించగా, వెంటనే పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు మరియు రెవిన్యూ అధికారులు నూతన రోడ్డు ఏర్పాటుకి అంచనాలు సిద్ధం చేసేందుకు ఇవాళ గురుకులం పాఠశాలను మరొక్కసారి సందర్శించటం జరిగింది అని ఇంకా చిన్న చిన్న పెడింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సభంధిత అధికారులకు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ చంద్రమోహన్, ఎలక్ట్రికల్ డీ ఇ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర శేఖర్, డిప్యూటీ ఇంజనీర్ మధు, డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్, మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బా రెడ్డి సుధాకర్ మరియు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో శాంతిభద్రతలకు కోసం కృషి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### జిల్లాలో శక్తి ఏర్పాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ప్రజాభూమి పోరుమామిళ్ల :





కడప జిల్లాలో సైబర్ మోసాలపై, బెట్టింగ్ నెరగాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆకస్మికంగా కలసపాడు, పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సాదిస్తామన్నారు. దురాచారాల కట్టడికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. లోన్ యాప్ సైబర్ మోసాలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో విద్యార్థినిలపై లైంగిక దాడులు జరగకుండా ఉండేందుకు శక్తి టీం ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. జిల్లాలో 112 టోల్ ఫ్రీ నెంబర్ పరిధిలో 170 దేరైజులు పనిచేస్తాయన్నారు. సంఘటన జరిగిన 8, 15 నిమిషాలలో సంఘటన స్థలాలు చేరుకుంటామన్నారు. జిల్లాలో 80 శాతం భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజేంద్రప్రసాద్, సిఐ శ్రీనివాసులు, ఎస్సైలు కొండారెడ్డి, తిమోతి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల పోరుమామిళ్లలో యోగ పై విద్యార్థులకు అవగాహన:

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరుపుతున్నటువంటి యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పోరుమామిళ్లలో యోగాకు సంబంధించిన కొన్ని ఆసనాలు సాధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసి పదవి విరమణ పొందిన డాక్టర్ మర్రి శ్రీనివాసులు హాజరై యోగా యొక్క ప్రాముఖ్యతను గురించి వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె రామిరెడ్డి మరియు అధ్యాపక, అధ్యాపక ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యా వ్యాపారంగా మారింది మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



విద్య వ్యాపారంగా మారిందని మాజీ ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలు అప్పులు చేసే చదివించుకోవడం జరుగుతున్నది విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో విద్యను వ్యాపారదృష్టంతో చూడకుండా1971 లో పోరుమామిళ్ల ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు దూర ప్రాంతాలకు పోకుండా ఉండే దానికోసం పోరుమామిళ్ల గ్రామంలో దేశాయి మర్కారెడ్డి, దేశాయ్ శేషారెడ్డి స్మారక జూనియర్ కాలేజీ ప్రారంభించి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి విద్యార్థిని విద్యార్థులు దూర ప్రాంతాలకు పోకుండా ఇక్కడే చదువుకునే అవకాశాన్ని కల్పించడం జరిగింది. అదేవిధంగా 1981 లో పోరుమామి ళ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోసం మూడు లక్షల రూపాయలు డొనేట్ శేషారెడ్డి. పి. కృష్ణమ్మ .చేయడం జరిగింది 1992 లో విద్యార్థుల అవసరం నిమిత్తం కృష్ణశారద జూనియర్ కళాశాలను స్థాపించడం జరిగింది అలాగే 1995లో కృష్ణశారద డిగ్రీ కళాశా లను స్థాపించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లేని కొత్త కోర్సులను తీసుకురావడం వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులు గత 32 సంవత్సరాలుగా చదువుకోవడం దేశ విదేశాల్లో కూడా ఉద్యోగాలు చేయడం ఎంతో మంచి నిరుపేద విద్యార్థిని విద్యార్థులు ఉచితంగా చదివించడం వారికి భోజన వసతులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఇప్పుడు కృష్ణశారద డిగ్రీ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యా పకులు పక్క భవనాలు ల్యాబ్ సౌకర్యం కంప్యూటర్స్ సీసీ కెమెరాల పరిరక్షణలో. పర్మినెంట్ అప్లికేషన్. సెంట్రల్ గవర్నమెంట్ నుండి న్యా కు.పరిమిషన్ కూడా వస్తున్నది కావున మంచి వాతా వరణంలో యూనివర్సిటీ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించడం జరుగుతున్నది అమ్మాయిలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది కావున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఆలోచించుకొని భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని. కృష్ణశారద డిగ్రీ కళాశాలలో చేరవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## గండిక్షేత్రం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట



కడప ఎంపీఅవినాష్ రెడ్డి గురువారం గండిక్షేత్రం ను సందర్శించారు. గండి క్షేత్రంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గండి క్షేత్రంలో జరిగే ఆలయ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులపై గండి దేవస్థానం ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గండిక్షేత్రం కు భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని శ్రీ వీరాంజనేయ స్వామి ని దర్శించుకుంటారని తెలిపారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో గత వైకాపా ప్రభుత్వం లో రూ. 28 కోట్ల రూపాయలతో గండి క్షేత్రం ఆలయ పనులు ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి కొంతమేర పనులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఆ పెండింగ్ పనులను కూటమి ప్రభుత్వం ఇంతవరకు పూర్తి చేయలేదని విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వం గండిక్షేత్రం పై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందోనని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం గండిక్షేత్రం ఆలయ పనులు వెంటనే పూర్తి చేసి ఆలయాన్ని పునః ప్రారంభం చేయాలని శ్రీ వీరాంజనేయ స్వామి వారి భక్తుల తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల వైసీపీ కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, సింగారెడ్డి రోహన్ నాగిరెడ్డి, కుమ్మరాంపల్లి సర్పంచ్ మునేష్, వేంపల్లి , చక్రాయపేట మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారుల అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాభూమి, పులివెందుల



మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరే ట్ పాఠశాలలకి వత్తాసు పలుకుతున్నారని ఏఐఎస్ఎ కడప జిల్లా కన్వీనర్ దినేష్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ ఉపాధ్యాయుల బదిలీ సందర్భం లో,ఇన్కమ్ టాక్స్ ఫైల్స్ చేసేటప్పుడు ఉపాధ్యాయులను బెది రింపులకు గురిచేసి వారి వద్ద నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసినట్లు మండలంలో కొందరు ఉపాధ్యాయులు బహిరంగంగానే చర్చించుకుంటు న్నారని అన్నారు. అదే విధంగా పులివెందుల పట్టణంలో కనీస మౌలిక వసతులు లేకపోయినప్ప టికీ పులివెందుల పట్టణంలో ఉన్న ప్రైవేట్, కార్పొ రేట్ పాఠశాలల నుండి ఎంఈఓ పెద్ద మొత్తంలో ముడుపులు అందు కుని వారికి అనుకూలంగా మాట్లాడుతున్నారాని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే విద్యా హక్కు చట్టాన్ని ఎంఈఓ లు కాలరాస్తున్నారని, పులివెం దుల మండల పరిధిలో నాడు నేడు పాఠశాలలో అధిక మోతాదులో అవినీతి అక్రమాలు జరిగా యని గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు బహిరం గంగానే చెవులు కొరుకొంటున్నారన్నారు. కావున వీటన్నిటి పైన జిల్లా కలెక్టర్ స్పందించి పులివెందుల ఎంఈఓ పై కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను బహిరంగ ప్రపంచానికి తెలియపర చాలని డిమాండ్ చేశారు లేకపోతే భవిష్యత్తులో మండల విద్యాశాఖ అధికారుల అవినీతి అక్రమాలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు .

# అక్రమ అరెస్టులు కాదు....సంక్షేమ పథకాలు అమలు చేయండి

## కూటమి సర్కార్ కు వైసీపీ నేత జంకె వెంకటరెడ్డి హితవు,

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం మాజీ ఎమ్మెల్యే వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్ట్ ను తవ్రంగా ఖండిస్తున్నట్లు వైసీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట్ రెడ్డి తెలిపారు. వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లకు కూటమి సర్కార్ తగిన మూల్యంచెల్లించుకోవాల్సివుంటందని ఆయన హెచ్చరించారు. ప్రజలు ఓటేసింది సూపర్ సిక్స్ పథకాలు ఆశించి అని వాటిని విస్మరించి కూటమి సర్కార్ వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లకు తెరలేపిందని ఆయన విమర్శించారు. సూపర్ సిక్స్ అమలు చేయకపోతే ప్రజలు నిలదీస్తారన్న ఆందోళనతో వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తూ వీటిపైనే చర్చ జరిగేలా చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కూటమి సర్కార్ చేస్తోందని ఆయన విమర్శించారు. కానీ ప్రజలకు అన్నీ తెలుసని కూటమి సర్కార్ కూయుక్తులను ఇప్పటికే గ్రహించారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ఎపుడొచ్చిన కూటమి సర్కార్ ను చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉండారని ఆయన హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి గారు పొదిలి పర్యటనకు వచ్చినప్పుడు జన సముద్రమైన పొదిలి పట్టణమును చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక అమాయక కార్యకర్తలపై కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లను ఆపి ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అపుడైనా కూటమి సర్కార్ కు కాస్త గౌరవమైన ఓటమి అయినా దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అలా కాకుండా సంక్షేమాన్ని గాలికొదిలేసి వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకొంటే మాత్రం వచ్చేఎన్నికల్లోకూటమిలోని పార్టీలు నామరూపాల్లేకుండా పోతాయని ఆయన హెచ్చరించారు.

# ఏవో లక్ష్మీనారాయణ ని కలిసిన బిజెపి నాయకుడు జీవీ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ ని బుధవారం బీజేవైఎం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, విజయవాడ జిల్లా ఇన్చార్జి జీవి రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఏవో లక్ష్మీనారాయణ గారిని దుశ్శాలువతో తన బిజెపి నాయకులతో కలిసి సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఆయనతో పలు విషయాలు చర్చించారు, కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్నటువంటి సబ్సిడీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసే విధంగా రైతాంగంలో ఉండాలని ఏవో లక్ష్మీనారాయణ గారికి వివరించారు, దీనిలో భాగంగా వచ్చే వారంలో రైతులకు పీఎం కిసాన్ పథకం ద్వారా నరేంద్రమోడీ గారు అర్హులైన రైతుల ఖాతాలో జమ చేయడం కూడా జరుగుతుంది అన్నారు, వ్యవసాయ అధికారులు కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సబ్సిడీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందజేయాలన్నారు. ఈ నేపథ్యం లో ఏవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందని దీంతో పాటుగా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ పథకాలు అందజేయడం కూడా జరుగుతుందన్నారు, రైతులకు సంబంధించిన గ్రామస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరించుకోవడానికి మార్గం చూపించడం జరుగుతుందని బీజేపీ నాయకులకు సూచించారు, ఈ కార్యక్రమంలో బిజెవైమ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లో భాగంగా కరపత్రం ఆవిష్కరించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి మన మోడీ ఆధ్వర్యంలో 11 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కార్యక్రమాలు పేదలకు సేవ అనుకోవడం రైతుల సంక్షేమానికి భరోసా నారి శక్తి మరింత ప్రోత్సాహం మధ్యతరగతి వారికి జీవితాన్ని సులభతరం చేయడం భారతదేశంలోని యువశక్తి ప్రోత్సాహం అందరికీ అందుబాటులో ఆరోగ్య సంరక్షణ దేశమే ప్రధమం జాతీయ భద్రత ముఖ్యం వ్యాపారాలు సర్వతనం భారతదేశంలో ప్రపంచ ఆర్థిక రంగంలో సూపర్ పవర్ మౌలిక సదుపాయాలు ప్రగతి కుమార్గాలు భారతదేశ సాంకేతిక యుగం మరియు అభివృద్ధి ద్వారా పర్యావరణ మరియు సుస్థిర అభివృద్ధి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో మన మోడీ ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు ఆయన ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శాసనాలసరోజిని గారు బొంతల కృష్ణ చిన్నయ్య రాజా శ్రీకాంత్ కృష్ణారావు సతీషు రామకృష్ణ పొట్టి సుబ్బారావు శివప్రసాద్ గురుమూర్తి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా ఇంటలెక్చువల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా బాల అశ్వర్థ రెడ్డి


ప్రజాభూమి, పులివెందుల



వైఎస్ఆర్ జిల్లా ఇంటలెక్చువల్ పోరం విభాగానికి ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా బాల అశ్వర్థ రెడ్డి నియమి తులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఎంపీ వైయస్అవినాష్ రెడ్డి కి, వైయస్ మనోహ ర్ రెడ్డి కి, వైయస్ మద మోహన్ రెడ్డి( మధు) కి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞత లు తెలియజేస్తున్నా అన్నారు. నాకిచ్చిన ఈ పదవికి నేను పూర్తిగా న్యాయం చేస్తానని,మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను శాయశక్తులా కృషి చేస్తా అన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రజాభూమి, పులివెందుల



ఈ నెల 21న నిర్వహించే యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రాముడు పిలుపునిచ్చారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల ఆదేశముల మేరకు ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహన ను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం ను గత నెల 21 నుంచి ఈ నెల 21 వరకు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. అందులో భాగముగా ఈనెల 21వ తేదీన ముద్దనూరు రోడ్డులోని వై. ఎస్. ఆర్. ధ్యాన్ చంద్ హాకీ క్రీడా ప్రాంగణం లో యోగా కార్యక్రమాన్ని ఉదయం 06.00 గంటల నుండి 08.00 గంటల వరకు నిర్వహిస్తున్నామని,కావున ఈ కార్యక్రమము నకు పట్టణ పుర ప్రముఖులు, సచివాలయ సిబ్బంది పట్టణ ప్రజలు హాజరయి విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.

# మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ :ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాను ప్రకాష్ రెడ్డి

ప్రజా భూమి,రామచంద్రపురం





మనం ఎప్పుడు ఉంటాము ఎప్పుడు పోతాము మనకు తెలియదు. మనం ఉన్నప్పుడు చేసే మంచి పనులే మనల్ని కాపాడుతుందని టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం రామచంద్రాపురం మండలంలో మన సంస్కృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం కే కే వి పురం ఎంపీపీ పాఠశాలలో గురువారం మన సంస్కృతి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి చేయాలని సంకల్పంతో మన సంస్కృతి సేవ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. విజయ్ కుమార్ యూఎస్ఏ సహాయ సహకారాలతో మనసంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో బాలికల హాస్టల్లో వేడినీళ్ల కోసం గీజర్, రెండు టీవీలు దాదాపు లక్ష రూపాయలు వేయంతో ఏర్పాటు చేశారని అలాగే ఈరోజు కూడా ఈ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్నారని , అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మన సంస్కృతి వ్యవస్థాపకు కాయం హరినాథ్ రెడ్డిని కొనియాడారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకుని చదువుకున్న పాఠశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకున్న రావాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మన సంస్కృతి ట్రస్ట్ సభ్యులు జయరాం, మునయ్య, చండీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

ప్రజా భూమి తొండూరు



తొండూరు స్థానిక పాఠశాలలో విద్యాబోధనతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంలో విశేష పాత్ర పోషించిన కృష్ణారెడ్డి సార్‌ను తోటి ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.. కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సరోజ వాణిలు బదిలీపై వెళ్లే సందర్భంగా పూల హారాలతో, శాలువాతో సత్కరించినారు. కృష్ణారెడ్డిని సహచర ఉపాధ్యాయులు, ఆయనను తమ భుజస్కందాలపై మోసుకుంటూ ఊరేగింపుగా బస్టాండ్ వరకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ %-% "కృష్ణారెడ్డి గారి సేవలు పాఠశాలకు గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చాయి. విద్యార్థుల మీద ప్రేమతో, సమర్ధవంతమైన బోధనతో ఎంతో మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చారు. ఇలాంటి ఉపాధ్యాయుడు ఏ పాఠశాలకైనా వరమే" అని కొనియాడారు.కృష్ణారెడ్డి మాట్లాడుతూ – "ఈ గ్రామంలోని పిల్లలతో గడిపిన సమయాన్ని జీవితాంతం మర్చిపోలేను. విద్యార్థుల ప్రేమే నాకు పెద్ద బహుమతి" అని అన్నారు.

# మంత్రి యండి ఫరూక్ తనయుడు ఫిరోజ్ ను మర్యాదపూర్వకంగా కలసిన టిడిపి నాయకులు


ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రాష్ట్ర మైనారిటీ శాఖ మాత్యులు ఎన్ఎండి ఫరూక్ తనయుడు ఎండి ఫిరోజ్ మార్కాపురం నియోజకవర్గ సంస్థగత కమిటీలకుపరిశీలకులుగా మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయమునకు విచ్చేశారు. ఈ సమావేశం నకు మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎండి ఫిరోజ్ , కందుల రామిరెడ్డి మాట్లాడుతూ ఏవైనా పెండింగ్ కమిటీలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ముఖ్య నాయకులకు తెలియజేశారు

# జిల్లా వాలంటీర్ విభాగ కార్యదర్శిగా రాజుల విద్యాసాగర్ రెడ్డి

ప్రజాభూమి ,వేముల



జిల్లా వాలంటరీ విభాగ కార్యదర్శిగా నాపై నమ్మకంతో పదవీ కట్టబెట్టిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వైయస్ అవినాష్ రెడ్డికి, వైకాపా నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాజుల విద్యాసాగర్ రెడ్డి అన్నారు. గురువారం గండి ఆంజనేయస్వామిని గుడి పన్నులను పరిశీలించేందుకు వచ్చిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఆయన కలిసి దుశాల్వాతో పూలహాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి కట్టిపెట్టినందుకు అనునిత్యం పార్టీ కార్య క్రమాలలో కొనసాగుతూ ఉంటా అన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితే వాలంటరీ వ్యవస్థ మళ్లీ మొదలవుతుందన్నారు. ఈ కార్య క్రమంలో వేమ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# కొల్లకుంటకు నూతన పైపు లైన్ ఏర్పాటు-పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గొల్లపల్లి తాగునీటి పథకానికి సంబంధించి నీటిని నిలువ చేసే ప్రాంతం నుండి కొల్లకుంటకు నూతన పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. కొల్లకుంట నీరు నిలువ చేసే ప్రాంతం అయినప్పటికీ ఇక్కడ పైప్ లైన్ లేకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పలుమార్లు స్థానికులు ఇటు మున్సిపల్ చైర్మన్ అటు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎందుకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ కొల్లకుంట ప్రాంతానికి నూతనంగా పైపు లైన్ ఏర్పాటు చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఈ మేరకు కరువు నిధులతో నీటి ఎద్దడి నివారణ కోసం కొత్త పైప్ లైన్ వేయడానికి చర్యలు చేపట్టారు. గురువారం ఇందుకు సంబంధించిన పనులను అధికారులు కలిసి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్, ఏ.ఈ. జనార్ధన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ లీగల్ సెల్ నాయకులు శివశంకర్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రాలో అందరూ భాగస్వాములు కావాలి -మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అందరూ భాగస్వాములు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి కోరారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలస్థాయి, పంచాయతీ స్థాయి అధికారులు తప్పనిసరిగా తమ పరిధిలో యోగా నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం కోసం కలెక్టర్ విడుదల చేసిన మార్గదర్శకాలను ఆమె వివరించారు. హిందూపురం మండలానికి సంబంధించి మండల స్థాయి యోగా కార్యక్రమాన్ని మండల పరిధిలోని సంతేబిదనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తప్పకుండా హాజరుకావాలని ఆమె తెలిపారు. యోగాలో పాల్గొని అధికారులు, ప్రజా ప్రతినిధులు విధిగా తెల్లని వస్త్రాలతో హాజరు కావాలన్నారు. అలాగే యోగ చేయడం కోసం యోగా మ్యాట్ ను తెచ్చుకోవాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ ఉదయం 6 గంటల నుండి 8:30 గంటల వరకు ఎంపిక చేసిన అన్ని ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పారు. దీనికి తోడు పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శులు విధిగా యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్థల ఎంపిక, వేదిక ఏర్పాటు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కార్యదర్శులు సమకూర్చుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ పరిధి ప్రజాప్రతినిధులు, అధికారులు యోగాలో భాగస్వాములు అయ్యేవిధంగా కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. యోగా కార్యక్రమం తర్వాత వీడియోలు, ఫోటోలను యోగాంధ్రా యాప్ లో అప్ లోడ్ చేయాలన్నారు. అదే విధంగా యోగాలో పాల్గొన్న వారందరికీ తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలను అంద జేయాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో యోగా దినోత్సవం విజయవంతానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలన్నారు.


# యోగాతో కార్మికుల ఆరోగ్యం పదిలం

## జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్

## – జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో సిప్లాన్ డ్రగ్స్ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ

ప్రజాభూమి, అనంతపురము



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం సిప్లాన్ డ్రగ్స్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, యోగాతో కార్మికుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యం కోసం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ప్రమోషన్ అధికారులు రవీంద్రనాథ్ రెడ్డి, భువనేశ్వరి, నిశాంత్, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, కృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మురళీకృష్ణ, ఐటీ కన్సల్టెంట్ సాగర్, సిప్లాన్ డ్రగ్స్ సీనియర్ మేనేజర్ షేక్ మహ్మద్ ఇర్ఫాన్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, యోగా మాస్టర్స్ పతంజలి రవి, గోవిందరెడ్డి, గురురాజా, కృష్ణవేణి పాల్గొని యోగాసనాలు చేయించారు.– ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించడం జరుగుతోందని, ప్రజలందరికి నిత్య జీవితంలో యోగా ఒక భాగం చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వి.ఐఏఎస్, ఈ రోజు యోగా జరగడానికి సహకరించిన పరిశ్రమల శాఖ అధికారికి ధన్యవాదాలు తెలిపారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677